THE ANDHRA PATRIKA, MADRAS

4 పేజీలు వెల 1 అణా.

ఆంధ్రపత్రిక

Regd. No. M. 1118 సంపుటం 40 సంచిక 218 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సోమవారము 9-11-1953

318689

చేనేత పరిశ్రమకు ప్రభుత్వంవారి శాశ్వత రక్షణ: సాధ్యంకాదని మంత్రి కోటిరెడ్డిగారి ప్రకటన —3 వ పేజీ

వంశధార ప్రాజెక్టును ప్రణాళికలో చేర్చాలని పబ్లిక్ వర్క్సు మంత్రికి విజ్ఞప్తి —2 వ పేజీ

చిత్తూరుజిల్లాబోర్డుఉపాధ్యాయులసత్వరసహాయానికి 50వేలు

'రాష్ట్రాభ్యుదయం ఇంజనీర్ల సామర్థ్యంపైనే ఆధారపడి ఉన్నది'

ప్రభుత్వ ద్రవ్యాన్ని, శక్తిసామర్థ్యాలను వృధాచేయక ప్రణాళికలు అమలుపర్చాలని ఆర్థిక మంత్రి ఉద్బోధ

అనంతపురం, నవంబరు 8: రాష్ట్ర ఆర్థికమంత్రి, శ్రీ తెన్నేటి విశ్వనాథం గారు, నిన్న సాయంకాలం స్థానిక ఇంజనీరింగు కళాశాల ఆంధ్రవిద్యా సమితివారు ఏర్పరచిన విజ్ఞానోత్సవాలను ప్రారంభిస్తూ, చిరకాలంగా పోరాడిన అనేక త్యాగాలు చేసి సంపాదించుకొన్న ఆంధ్రరాష్ట్ర అభివృద్ధి, సమర్థులైన ఇంజనీర్లపైనే ఆధారపడి ఉన్నదని, ప్రభుత్వద్రవ్యము, శక్తి సామర్థ్యాలు వృధాకాకుండా ప్రాజెక్టులు, తదితర ప్రణాళికలు అమలుజరపవలసి ఉంటుందని హెచ్చరించారు.

విద్యార్థి యూనియన్ కార్యదర్శి సభకు అధ్యక్షత వహించారు కళాశాల ప్రిన్సిపాల్ గారు, మంత్రిగారికి స్వాగతమిస్తూ మంత్రిగారిని సభకు పరిచయం చేశారు

విశ్వనాథంగారు ప్రసంగిస్తూ యిలా అన్నారు

"చిరకాలము ఆంధ్రులు త్యాగము చేసి సంపాదించిన రాష్ట్రమునుక్క సంపదభివృద్ధులు ముఖ్యముగా ఇంజనీయర్లపై ఆధారపడియున్నది. వివిధములగు నీటిప్రాజెక్టులు, ఇతర కార్యక్రమములు వారు విజ్ఞానయుతితో నిర్మించవలెను. రాష్ట్రములో ప్రకృతి సంపద విరివిగా నున్నను అది సక్రమముగా ఉపయోగింపబడక నిర్లక్ష్య పరుపబడుటచే వారిని వినియోగించుకొనవలసిన పని మాతన రాష్ట్రముపై బడింది. వాటి నిర్వహణకు కావలసిన వసతులు ప్రభుత్వము కల్పించు నప్పటికి నిర్వహణ బాధ్యత ఇంజనీర్లపై ఆధారపడినది. నిజాయతీగలిగి నిర్వహింప వలసినదిగా కోరుచున్నాను. తుంగభద్రప్రాజెక్టుకు 9 కోట్లు అంచనా వేసినప్పటికిని అది ఘనగియునప్పటికి 25 కోట్లు అవుతున్నది. ప్రభుత్వధనము వృథా కాకుండా మాయుట తమ ప్రథమ కర్తవ్యముగా వారు భావించవలెను" అని ఇంజనీయర్లకొన్ని విద్యార్థులకు సలహా యిచ్చారు

భారతపార్లమెంటు డిప్యూటిస్పీకరు శ్రీయం అనంతశయనంగారు మాట్లాడుతూ విద్యార్థులు, ప్రభుత్వమునూడ, పూర్వకవుల రచనలు ప్రోత్సహించి వారి హితోపదేశములు ఆచరణలోకి వచ్చుటకు తోడ్పడవలెనియు, ప్రస్తుతము బాలబాలికలకు ఒకసరి విద్య భారము మూర్చవలసిన అగత్య మెంతేని గలదని శతకములు అమరము మొదలగునవి బోధింపకున్నచో విద్యార్థులకు భాషజ్ఞానమే లోపించు పరిస్థితి ఏర్పడిన దనియు కాబట్టి నీతియు క్రమములను పూర్వకవుల గ్రంథపఠనమును ప్రోత్సహించుట శ్రేయస్కరమని పలికారు

శ్రీ ఎస్ యస్ రామస్వామి గారు విజయనగర పాలాజ్యమును ఆంధ్ర విజ్ఞానము అత్యున్నతిస్థితి నందుకొన్నదని అనాటిస్థాయి నందుకొనవలెనని ప్రయత్నింపవలసిన అన్నారు

శ్రీ విశ్వనాథం గారు అయిలు పేర్కొనలజీ ఇన్‌స్టిట్యూటునకు వెళ్ళి అచట జరుగు కార్యక్రమమును తెలుసుకొన్నారు

నిన్న రాత్రి అనంతపురం ప్రజా సోషలిస్టుపార్టీ కార్యకర్తలు తమను సందర్శించి పత్రిత్వము ఎక్కువ చేసి సంస్థాగత కార్యక్రమము కొనసాగింప వలసినదిగా విశ్వనాథం గారు సలహాయిచ్చారు తాను మంత్రివర్గములో చేరుట అఖిలభారత ప్రజా సోషలిస్టు పార్టీవారి కనీస కార్యక్రమము నిర్వర్తించుటకే నని యు, పార్టీ నిచ్చిన్నమువకై కొందరు చేయు ప్రయత్నము విరమింపవలసినదని ఈ నెల మధ్యలో తాను ఆచార్య కృపాలినీ గారని కలుసుకొని ముఖాముఖిగా వివరించిన తర్వాత అన్నియు చక్కబడవచ్చునని తెలియజేశారు

ఆర్ట్సు కళాశాల విద్యార్థి సభలో ప్రసంగం

అనంతపురం ఆర్ట్సు కాలేజి హాస్టలు యూనియన్ వారు ఏర్పరచిన సభలో నిన్న సాయంకాలం ప్రసంగిస్తూ

(3 వ పేజీ చూడుడు)

రాష్ట్రప్రభుత్వనిర్ణయం

జీతాల బకాయిలచెల్లింపుకై పచ్చేవారం మరో 3 లక్షలు: తిమ్మారెడ్డిగారిప్రకటన

[ఆంధ్రపత్రిక విలేఖరి]

కర్నూలు, నవంబరు 8: చిత్తూరుజిల్లాబోర్డు యాజమాన్యంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల బకాయి జీతాలు చెల్లించడానికి వీలుగా ప్రభుత్వం వెంటనే ఆ బోర్డుకు యాభై వేల రూపాయలు మంజూరుచేస్తూ వుత్తరువు లిచ్చిందని స్థానిక పరిపాలనాశాఖ మంత్రి పి తిమ్మారెడ్డిగారు నేడు ఇక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో అన్నారు

ఈ విషయంగురించి ఆయన ఇంకా యిలా చెప్పారు:

"వచ్చేవారంలో ఆ జిల్లాబోర్డుకు మరో మూడులక్షలరూపాయలుమంజూరుచేయబడగలవు కరువుపనివారణకార్యక్రమాలు జరిపించిన కంట్రాక్టర్లకు చెల్లించవలసిన మొత్తాలకు సంబంధించిన కొగిళాలు వచ్చేవారం పదిరోజులలో పరిశీలించ బడగలవు అతియవాగి వారికి రావలసిన మొత్తాలు కూడా చెల్లించ బడగలవు ఈ విషయానికి సంబంధించిన కొగిళాలు రెవిన్యూ బోర్డునుంచి ప్రభుత్వానికి వచ్చినవి"

అ తరువాతి జిల్లాబోర్డుల ఆర్థిక పరిస్థితి గురించి ప్రస్తావిస్తూ కొన్ని జిల్లా బోర్డుల అధికారులు తమ ఆర్థికస్తోమతు పరిగ్గా గమనించకుండా డబ్బు ఖర్చు చెయ్యడంవల్ల జిల్లాబోర్డుల ఆర్థికపరిస్థితి ఎక్కడయాచినా అసంతృప్తికరంగా వున్నదన్నారు.

సెషల్ ఆఫీసరుకు విజ్ఞప్తి

చిత్తూరు, నవంబరు 8: చిత్తూరు బోర్డు హైస్కూళ్లలో పనిచేసే కొందరు ఉపాధ్యాయులు, ఇతర సిబ్బందీ సుమారు 50 మందికి పైగా నిన్నటి దినం స్పెషల్ ఆఫీసరు (కలెక్టరు) గారి యొద్దకు వెళ్లి పెన్షెంబరు, అక్టోబరు నెలలకు యింకనజీతాలు రాలేదనియు, అందువల్ల అన్ని హైస్కూళ్లలోను పని చేయుచుండు 600 పైగా గల ఉపాధ్యాయులున్ను 285 మంది గుమాస్తాలు మున్నగు వితర సిబ్బందిలున్ను పాపాకష్టాలు అనుభవించుచున్నామని చెప్పుకొన్నారు

వారి కష్టాలు అన్నియు తెలుసు నవియు, ఇందుమూర్తి ఆంధ్ర ప్రభుత్వమునకు రెండు మూడు దిక్షాలు విజ్ఞప్తి చేసివున్నా నవియు, త్వరలో ఉత్తరువులు వచ్చునని చెప్పి స్పెషల్ ఆఫీసరుగారు వారి అగచాట్లకు హామీ ధూతిని తెలిపినారు

చిత్తూరులోనుండు బంగారి జనికాదారు హైస్కూలులోనున్ను సుమారు 60 మందికి పైగా ఉపాధ్యాయులు పెన్షెంబరు, అక్టోబరు నెలలకు జీతాలు రాక చెప్ప వలసికొని కష్టముల వినుతి నించుచున్నారు

కడపజిల్లాలో జాతీయ వికాస ప్రణాళిక

కడప, నవంబరు 8: ఈ జిల్లాలో బాగా వెనుకబడి వున్న బద్వేలు, సిద్ధవటం తాలూకాల్లో జాతీయ వికాస ప్రణాళికను అమలు జరపాలని ప్రభుత్వాన్ని కోరుతూ వి రామారెడ్డిగారు విజ్ఞప్తి చేస్తున్నారు

సిద్ధవటం తాలూకా ఓబులంలోయలో, యిటీవల వర్షాలవల్ల చెరువులు గండ్లు పడ్డాయని, వెంటనే తగు చర్య తీసుకొని గండ్లు పూడ్చించాలి

ఆంధ్రరాష్ట్రంలో తలపెట్టిన ప్రాజెక్టులు

డిసెంబరులో ఉపముఖ్యమంత్రి ఢిల్లీ ప్రయాణం

కర్నూలు, నవంబరు 8: ఆంధ్ర రాష్ట్రంలో అమలుపరుప బడనున్న నీటిపారుదల పారకాల అభివృద్ధి ప్రణాళికలనుగురించి పాలింగ్ కమిషన్‌తో చర్చించడానికి ఉపముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డిగారు డిసెంబరు మొదటివారంలో ఢిల్లీకి వస్తున్నారు

పబ్లిక్ వర్క్సుశాఖ కార్యదర్శి శ్రీ ఇబ్రహీం, చీఫ్ ఇంజనీరు శ్రీ వెంకటకృష్ణయ్యర్ గారలు కూడా అప్పుడు ఉపముఖ్యమంత్రి వెంట ఢిల్లీ వస్తారు

ఈ విషయంగురించి సంజీవరెడ్డిగారు ఆంధ్రపత్రిక విలేఖరితో ఇలా అన్నారు

"అన్ని ప్రాజెక్టులు ఒకేసారి అమలు జరపడం సాధ్యమయితే అయి లేదబ్బు కావాలికదా? కనుక ఆర్థికసౌకర్యం మీదనే ఏ ప్రణాళికను ముందుకు అమలు జరిపాలనేది విషయం ఆధారపడివుంటుంది ఏమైనా కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వంపట్ల కొంచెం ఔదార్యం చూపించితే ఈ పదిప్రణాళికలలో చాలా ఎక్కువ వాటిని అమలు జరిపే స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం వుంటుంది"

వాటిలో కొన్ని పరిశీలనలుకూడా ఇంకా జరగలేదు అయితే తగినంత డబ్బువుంటే అదనంగా ఇంజనీర్లను నియమించి పరిశీలనలు త్వరగా పూర్తి చేయిస్తానని ఉపముఖ్యమంత్రి అన్నారు

ఢిల్లీవెళ్లి అక్కడ వారంరోజులుండి ఈ ప్రాజెక్టులను గురించి ప్లానింగ్ కమిషన్‌తో పూర్తి సంప్రదింపులు జరుపుతారు ఏమైనా ఇదింతా శాసనసభా బడ్జెట్ పరిశీలనకు సమావేశమయ్యేలోగా ఒక రూపానికి రాగలదు

కట్టడానికి డబ్బున్ని ప్రాజెక్టులు వచ్చేయేడు ప్రారంభించాగలవట

న్యాయవాదవృత్తి గౌరవ ప్రతిపత్తుల అభివృద్ధి

విజయవాడ న్యాయవాద సంఘంవారి స్వాగత సభలో విశ్వనాథంగారి హామీ

విజయవాడ, నవంబరు 7: న్యాయవాదవృత్తి స్థాయి పెంచడానికి, కోర్టుల వాతావరణంలోని కల్మషాన్ని తొలగించేసి పవిత్ర మొనర్చడానికి, శాయశక్తులా కృషిచేస్తానని, రాష్ట్రప్రభుత్వ న్యాయశాఖామంత్రి, శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు యీ సంఘంవారు సమర్పించిన స్వాగతపత్రానికి సమాధానమిస్తూ చెప్పారు.

దేశంలో న్యాయవాద వృత్తి గౌరవ ప్రపత్తులకు పునరుద్ధరించాలని, న్యాయవాద సంఘం వారు తమ స్వాగతి పత్రంలో కోరారు

రాష్ట్ర ఆర్థికస్థితి గురించి, విశ్వనాథంగారు ముక్తసరిగా, రాష్ట్రం ఏర్పాటయిన నాటి నుండి ఎదుర్కోవలసి వచ్చిందని ఇరిగేషన్ ప్రాజెక్టులవంటి ప్రతిఫలం లభించగల పనులకు అప్పు చేయడానికి ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదని, విశ్వనాథం గారన్నారు.

ప్రభుత్వంతలపెట్టిన కార్యక్రమాలు త్వరలో పూర్తి అయి లాభసాటయేందుకు ప్రజలు ప్రభుత్వంతో సహకరిస్తూ కష్టపడి పని చేయాలని విజ్ఞప్తి చేశారు.

హైకోర్టును త్వరలో మద్రాసు నుంచి తరలించి, ఆంధ్రలో యేర్పాటు చేయాలని, న్యాయ, కార్య నిర్వహణ శాఖల విభజన త్వరగా జరిపించాలి గూడా, న్యాయవాద సంఘంవారు, తమ స్వాగతిపత్రంలో అర్థించారు

కాజలో రైల్వే హాల్టు స్టేషను

మంగళగిరి, నవంబరు 7: మంగళగిరి సంబూరులమధ్య "కాజ" అను పేరుతో నూతనంగా రైల్వే స్టేషను తెరవబడెను. ప్రస్తుతం ఇది హాల్టు స్టేషనుగా పని చేయు నని రైల్వే అధికారులు తెలియచేశారు (స్వ. వి)

లచ్చన్నగారికి వ్యవసాయ ఆటవిక శాఖలు

ఆంధ్ర మంత్రివర్గ శాఖలలో స్వల్ప మార్పులు

కర్నూలు, నవంబరు 7: నేటి సాయంకాలం మంత్రిగా ప్రమాణం స్వీకరించిన గౌరు లచ్చన్నగారికి ఆంధ్ర ప్రభుత్వ వ్యవసాయం, అడవులు, మత్స్య సంపదభివృద్ధి, హరిజన సముద్ధరణ, మాజీసైనికుల పునరావాస కార్యక్రమశాఖలు కేటాయింప బడినవి

ఈ అయిదుశాఖలలో అటవీ సంపద, మత్స్యసంపద, వ్యవసాయశాఖలు ఇంతవరకు మంత్రి తిమ్మారెడ్డి గారి ఆధ్వర్యంలో వుండేవి మంత్రి సంజీవయ్యగారు మిగతా రెండుశాఖలు అంటే హరిజన సముద్ధరణ, మాజీసైనికుల సముద్ధరణశాఖలు చూస్తూండేవారు. లచ్చన్నగారు మంత్రివర్గంలో చేరినందున జరిగిన ఈ ప్రభుత్వశాఖల పునర్విభజనతో పాటు మరో మార్పు కూడా జరిగింది ఇంతవరకు ఆర్థిక మంత్రి విశ్వనాథంగారు నిర్వహిస్తున్న వాణిజ్యసుంకాలశాఖ ఇప్పుడు మంత్రి ఎస్ టి పి. పట్టాభిరామారావుగారికి కేటాయించబడింది. మంత్రి పట్టాభిరామారావుగారు లోగడ చూస్తున్న శాఖలు ఇకముందుకూడా ఆయన ఆధ్వర్యంలో వి వుంటవి

గౌరు లచ్చన్నగారు మంత్రిగా నియమించబడినట్లు రాజభవనంనుంచి చేటి సాయంకాలం వెలువడిన ప్రభుత్వప్రకటనలో యీలా వున్నది

"ముఖ్య మంత్రి సలహాసంప్రదించి గవర్నరు గౌరు లచ్చన్నగారిని ఆంధ్ర ప్రభుత్వమంత్రిగా నియమించారు."

లచ్చన్నగారి నియామకంతో ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వమంత్రుల సంఖ్య ఎనిమిదయింది మంత్రి లచ్చన్నగారి గౌరవార్థం నేడు ఉపముఖ్యమంత్రి సంజీవ రెడ్డి గారు విందు చేయనున్నారు

జీవిత విశేషాలు

శ్రీ కాకుళంజిల్లా బాగువలో 1909 ఆగస్టు 16 వ గౌరు లచ్చన్నగారు జన్మించారు 1930 లో చాలా చిన్న వయస్సులో (21 సంవత్సరాలు) లచ్చన్నగారు రాజకీయాలలో ప్రవేశించారు ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని మొట్టమొదటిసారి కారాగారవాసశిక్ష అనుభవించారు 1931 లో కల్లు దుకాణాల ఎదుట పికెటింగ్ చేస్తూండగా పోలీసువారు ఆయనపై లాటిచార్జి చేశారు 1932 సహాయ నిరాకరణోద్యమములో పాల్గొని ఆరు నెలల శిక్ష అనుభవించారు ఆ తరవాత హరిజన సముద్ధరణ కార్యక్రమంలో పాల్గొన్నారు ఉత్తర కోళ్లు జిల్లాలో హరిజన సేవా సంఘం పెట్టుకొన్నారు కిసాన్ యాత్రలలోను హరిజన యాత్రలలోను పాల్గొన్నారు 1938 లో జమీందారీ రద్దు కార్యక్రమంలో పాల్గొని రంగాగారి వాయిత్వాన కృషి చేయ సాగారు రంగాగారు నడిపిన పేసని రాజకీయ పాఠశాలల్లో 1934-1936 లో విద్యార్థిగా చేరారు పలాసలో 1940 లో కిసాన్ సుహాసభ ఏర్పాటు చేశారు అనేక ఆందోళనలు జరిగిన ఫలితంగా ముందు పాలలో పోలీసుకాల్పులు జరిగి నవి 1940 లో లచ్చన్నగారు మరోసారి జైలుకువెళ్లారు 1942 క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు చట్టవిరుద్ధమైన రాజకీయ గ్రంథాలున్న చేరావికి రాజమండ్రిలో అరెస్టుచేసి ఒక సంవత్సరం శిక్ష విధించారు 1930 నుంచి జిల్లాకాంగ్రెసు కార్యవర్గ సభ్యులుగా పనిచేశారు 1951 వరకు జిలాకాంగ్రెసు కార్యదర్శిగా పని చేశారు 1946 నుంచి 1948 వరకు ఆంధ్రప్రజకీ కాంగ్రెసు పనిచేయు కార్యదర్శిగా పనిచేశారు కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో వున్న ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు వ్యతిరేకంగా ట్రేడ్ యూనియన్ కాంగ్రెసును ఏర్పాటు చేశారు 1948 లో కార్మికులకు కేటాయించబడిన నియోజకవర్గంనుంచి మొదటిసారి ఉపఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థిగా మద్రాసు రాష్ట్ర శాసనసభకు ఎన్నికైనారు 1951 లో పోంపిట నియోజకవర్గం నుంచి మద్రాసురాష్ట్ర శాసనసభకు కృషికర్ లోక్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికైనారు అతిరువాతి మద్రాసు శాసనసభలో కృషికర్ పార్టీకి చెందిన శాసన సభ్యులకు అధ్యక్షుడుగా ఎన్నికైనారు శ్రీ త్రివేదికి సలహా యివ్వడానికి ఏర్పాటుచేయబడిన విధిజనసంఘంలో కూడా ఆయన నియమించబడినారు.

మంత్రి లచ్చన్నగారు యీ సంతోషమైనదేది యిక్కడినుంచి విశుబ్రోలు పని శ్రీ ప్రకాశం, సంజీవరెడ్డిగారలతో తాను ఇటీవల జరిపిన సమావేశములలో రంగాగారికి ఎగ్గక పరుస్తారు అక్కడినుంచి ఆయన స్వస్థానమైన బాగువకు వెళతారు.

కడపలో తిరిగి కలరా ఉధృతం: ఒకరోజులో ఐదుగురి మరణం

కడప నవంబరు 8: ఈ పట్టణంలో క్రితంవారం తగ్గుముఖం చూపిన కలరావ్యాధి, తిరిగి విజృంభించింది నిన్న ఒక్కరోజున 22 మందికి కలరా తగిలింది 5 గురు చనిపోయారు ఇవాళ మధ్యాహ్నంవరకు మరో 12 మందికి వ్యాధి తగిలింది వీరిలో యిద్దరు ఐయిదవారు తప్ప అందరూ ఈ పట్టణంవారే

పట్టణంలో కలరా ఉధృతంగా ఉన్న ప్రాంతాలు సాయిపేట, వకాష్‌మాన్ పేట మానవాడి ముత్యాల రామయ్యవీధి మున్నపురాళ్లమిట్ట, పెద్దబజవీధి, సాయివాండ్ల వార్డులు-వ్యధి పోకినవారిలో ఎక్కువమంది ముస్లింలే జనాబాఎద్దతివల్ల, ఆరోగ్యవిధికారులు వ్యాధినిరోధచర్యలు అమలుజరపడం అంత మలభపాద్యంగాక డంలేనని తెలుస్తున్నది

స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో 10 మంచములతో ఒక కలరా నిరోధవార్డును మున్సిపాలిటీవారు నిర్వహిస్తున్నారు రోగులసంఖ్య ఎక్కువైనందున ఈ మంచములు చాలడంలేదని తెలుస్తున్నది

ఆరోగ్యవిధికారులు వ్యాధి నిరోధానికి అవసరమైన చర్యలన్నీ తీసుకొంటున్నారు.

త్వరలో భారతరాజధానికి సింహళ ప్రధాని ఆగమనం

వివిధసమస్యలపై నెహ్రూతో చర్చించే ఉద్దేశం

కొలంబో, నవంబరు 7: త్వరలో ఇ భారతి ప్రధాని నెహ్రూనుకలుసుకుని సింహళ, భారతి సమస్యలను తాను చర్చించదలచినట్లు సింహళ ప్రధాని కొటేలవాలా పేడిక్కడ ఆహారసమితిదార్ల సంఘ సమావేశంలో మాట్లాడుతూ సూచించారు: భారతిసింహళ ప్రజలకు సేవచేసేనిమిత్తం, అగ్నియాసియాలోని ఆసమస్తిర మూసివుడిని తాను కలుసుకోదలచినట్లు ఆయన తెలియజేశారు అన్ని సమస్యలనూ పరిష్కరించడానికి తాను ఒకసారికన్నా ఎక్కువగానే ఢిల్లీకి వెళ్లి రావలసివుంటుందని ఆయన అన్నారు.

ఈ సమావేశంలో భారత హైకమిషనర్ పి పి దేశాయ్, పాకిస్థాన్ హైకమిషనర్ హాజీ అబ్దుల్ ఘత్తారీ సేట్ కూడ పాల్గొన్నారు

విశ్వరాజ్యసమితి అధ్యక్షురాలు విజయలక్ష్మీపండిట్ జనవరిలో సింహళంలో దిగవచ్చునని తెలియజేశారు.

'ఇతర దేశాలకు నూరేళ్లు పట్టిన పనినిమనంపదేళ్లలోసాధించాలి'

—ఇంజనీర్లకు నెహ్రూ ఉద్బోధ

నంగాల్, నవంబర్ 8: "ఇతర దేశాలు నూరేళ్లలో సాధించిన పనిని మనం పదిసంవత్సరాలలోనే సాధిందలచుకున్నాము. భారతదేశం ఘనకార్యాలను సాధిందలేకపోతే కూలిపోతుంది," అని భారతప్రధాని నెహ్రూ నేడిక్కడ భక్రా-నంగాల్ ప్రాజక్టు ఇంజనీర్ల ఇతర ఉద్యోగులతో గోష్ఠి జరుపుతూ హెచ్చరిక చేశారు

నవభారత నిర్మాణం సత్వరంగా జరపటం మన ఆశయమే అయినప్పటికి, ఆ తొందరపాటువల్ల సామర్థ్యం దెబ్బ తినరాదనీ, ఇంజనీర్లు స్వవిశ్వాసంతో పని చేయాలనీ నెహ్రూ హెచ్చరించారు.

స్టేట్స్ కౌన్సిలుకు ప్రజాసోషలిస్టు పార్టీ అభ్యర్థిని నిర్ణయించే బాధ్యత

విశ్వనాథంగారికి వదలివేస్తూ కార్యవర్గ తీర్మానం

విజయవాడ, నవంబరు 7: ఆంధ్ర ప్రజా సోషలిస్టుపార్టీ కార్యవర్గ సమావేశం, యీ మధ్యాహ్నం పార్టీ అధ్యక్షులగు శ్రీ తెన్నేటి విశ్వనాథంగారి అధ్యక్షతన ట్రావెలర్స్ బంగళాలో జరిగినది గంటసేపు చర్చ జరిపిన పిమ్మట స్టేట్స్ కౌన్సిలుకు ప్రజా సోషలిస్టుపార్టీ అభ్యర్థిని, శ్రీ ప్రకాశం, శ్రీ సంజీవరెడ్డి, శ్రీ లచ్చన్నగారలతో సంప్రతించి నియమించే అధికారం శ్రీ విశ్వనాథం గారికియిస్తూ, ఏకగ్రీవంగా తీర్మానం చేశారు

ప్రజాసోషలిస్టుపార్టీ కార్యవర్గ సభ్యులు 30 మందిలోనూ, 5 గురు, కాసేపు సభలో ప్రజా సోషలిస్టుపార్టీ సభ్యులు 18 మందిలో ముగ్గురు మూర్తీ, యీ సమావేశానికి హాజరైనవారు పార్టీ కార్యదర్శి శ్రీ పి వి జి రాజు గారు సమావేశానికి హాజరైనవారు

సమావేశానంతరం, శ్రీ విశ్వనాథం గారు, కనకదుర్గ గుడికి మల్లేశ్వరస్వామి ఆలయానికి వెళ్ళి వచ్చారు.

మద్రాసు ప్రయాణాన్ని విరమించుకొని, విశ్వనాథం గారు కర్నూలు వెళ్లారు (పి టి ఐ)

సమావేశానికి హాజరైనవారిలో శ్రీయుతులు పసల సూర్యచంద్రరావు, పడింపలి బసవేశ్వరరావు, యం యల్ ఏలు, కొమ్మారెడ్డి సూర్యనారాయణ (పార్లమెంటు సభ్యుడు), యస్ నాగప్ప, గొట్టిముక్కల రామచంద్రరాజు, బి వి డి లింగరాజు, గోకరాజు శ్రీ రామరాజు, వీరయ్యచౌదరి వెంకట నారాయణగారలు ఉన్నారు

తెనుపార్టీ అభ్యర్థిగా నిర్ణయించదలచుకున్న ఒక్కరికి గాను 15 మంది దరఖాస్తుదారులున్నారని తెలుస్తున్నది

'మంత్రిపదవికి రాజీనామా ఇవ్వాలి'

విశ్వనాథంగారికి కృపలానీ పంపిన లేఖ

విశాఖపట్టణం, నవంబరు 8: అఖిల భారత ప్రజాసోషలిస్టు కార్యవర్గంలో మోదించిన తీర్మానం పూర్తి పాఠమును లేఖలో పొందుపరచి, పార్టీనాయకుడు ఆచార్య కృపాలానీ (వ్యక్తిగత దూత ద్వారా, శ్రీ విశ్వనాథంగారికి పంపినట్లు, శ్రీ విశ్వనాథంగారు, ప్రజా సోషలిస్టు పార్టీలో ఉండదలచుకొంటే, మంత్రి వర్గంనుండి రాజీనామాఇయ్యడం తప్ప మార్గాంతరం లేదని తీర్మానం స్పష్టపరచినట్లు నేడిక్కడ తెలియవచ్చింది

భద్రాద్రి రామునిబంగారు ఆభరణాల విక్రయం

హైద్రాబాదు ప్రభుత్వానికి ఆ డబ్బు అప్పుగా ఇవ్వాలని అధికారుల నిర్ణయం

భద్రాచలం, నవంబరు 7 ఖమ్మం మెట్టు జిల్లా కలెక్టరు శ్రీ జార్జిపిభూన్ గారు భద్రాద్రి శ్రీ రామ దేవస్థానం అర్చకులు, బూర్లంపాడు తహసీల్దారులలో కలసివచ్చి, భద్రాద్రి శ్రీ రాముని ఆభరణాలు కరగించగా లభించిన 750 తులముల బంగారమును హైద్రాబాదుకు తరలించుకొని వెళ్ళారు కరగింపబడిన ఆభరణాలు పాతవని ప్రస్తుతం ఉపయోగింపబడుట లేదని అనిగాక, యిలాంటి ఆభరణాలు సమాజానికు రెండు, మూడుగూడా ఉన్నవని, అందుకే వీటిని కరగించి, అమ్మివేయాటకు నిశ్చయించారని తెలిపింది తుమంగారం అమ్మగా వచ్చినడబ్బును, హైద్రాబాదు ప్రభుత్వానికి చిన్న చిన్న ప్రాజెక్టుల నిర్మాణంకొరకు 6/- వడీ చొప్పున పడేలా వాయిదామీదఅప్పు యిస్తారట. ఉత్సవాల పనులకొరకు అనగా 1954 ఏప్రిల్ నాటికి, యీ సొమ్ముపై వడ్డీమొత్తంలో రు 800/-లు రాగలదని అందువల్ల ఈ ఆభరణాలలో చాలా పురాతనమైనవి, అక్కన్న, మాదన్న, రామదాసుకాలం నాటివి ఉన్నవని తెలుస్తున్నది

పార్టీ కార్యకర్తల సభలో విశ్వనాథంగారి ప్రసంగం

విజయవాడ, నవంబరు 7: ఆంధ్ర ప్రజా సోషలిస్టుకమిటీ అధ్యక్షులు శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ఈ పాయింటు స్థానిక ట్రావెలర్సు బంగళాలో ప్రజా సోషలిస్టుపార్టీ కార్యకర్తల సమావేశంలో ప్రసంగించారు (స్వ వి)

బర్మాలోని చైనా గెరిల్లాలకుస్వస్తి

తొలిజట్టు ప్రయాణం

కాటలెక్ (ఈశాన్య బర్మా), నవంబరు 8 బర్మా నుంచి 2 వేల మంది కొమింటాంగ్ గెరిల్లాలను ఉపసంహరించే కార్యక్రమం ఈ వేళ ప్రారంభమయింది కొమింటాంగ్ చీనా జనరల్ లీక్సువాన్ నాయకత్వాన 50 మంది గెరిల్లాలు నేడు తొలిజట్టుగా బయలుదేరారు రోజుకు 150 మంది గెరిల్లాలను ఈ కార్యక్రమం ప్రకారం బర్మానుంచి బాపిచేయవ సివున్నది

1949 నుంచీ కొమింటాంగ్ గెరిల్లాలు బర్మాలో అగడం చేస్తూనే ఉన్నారు మొత్తం 12 వేల మందిలో 2 వేల మందిని బాపి చేయటానికీ, మిగిలినవారికి ఎటువంటిసహాయము చేయకుండుటకు పొర్చుగీసు ప్రభుత్వం హామీ ఇచ్చింది.

అయితే విన బర్మా ప్రభుత్వోద్యోగి ఒకరు దీనిపట్ల సందేహం వెల్లడించారు

కర్నూలు, నవంబరు 4: గోదావరి వరదబాధితుల సహాయనిధి (గవర్నరు) కి విన్నటితో చేరిన విరాళాల మొత్తం రు 164862-12-0 లు. అయి వున్నది.

మద్రాసు స్మాల్ కాజెస్ కోర్టు
S No 6173/53
వాదులు మ్యూచియల్ ప్రేడర్సు
ప్రతివాది: వి. యస్. స్వామి
అగ్రహారంలోగూడా రు 246-7 6 రాబట్టుటకు దాఖలైన పైదావా 11 జడ్జిగారియెదుట అఖరు విచారణకై 11 11-53 తేది ఉ 11 గంటకు వాయిదా వేయబడినది.
ఎ యస్ రాజగోపాలన్,
వాదుల అడ్వకేటు-
మద్రాసు, 7 10-53

తెనాలి అడిషనల్ సబ్ కోర్టులో
O S 148/53
వాది: బొమ్మరాజు చిదంబరరావు
ప్రతివాది అంకరాజు రామలింగేశ్వరరావు వార్య కృష్ణవేణమ్మ సాః నికింద్రబాద్, శేషవలందుడి
వాది తరపు నోటీసు
వ్యయిందు షెడ్యూలు దాలా ఆస్థి స్వాధీనం, గత, మధ్య వలసాయములు వగైరాలు నిమిత్తం దావా చేయగా ప్రతివాది నోటీసు నిమిత్తం ది 14-11-53 తేదికి వాయిదా వేసినాడు గనుక ప్రతివాదిపై వాయిదా రోజున హాజరుఅయి తన ఆక్షేపణలను తెలియచర్చుకోవలెనని ప్రతివాది వారోక్షమందు తదుపరి వుత్తరవులు పొందబడునని తెలియచేయడమయినది
తెనాలి } కోటంరాజు కృష్ణరావు,
31-10-1953 } వాది తరఫ అడ్వకేట్

మద్రాసు స్మాల్ కాజ్ కోర్టు
దావా నెం 4445/53
వాది: శాలంకి వెంకటనారాయణచెట్టి
ప్రతివాదులు మాం కృష్ణగు వగైరా,
1 మచ్చువల్లి లక్ష్మమ్మను, వీరంగి కొత్తకోట, విజ్జారుజిల్లా 2 మేడాచిన వెంకటదలం చెట్టికి, ఎనమలపూడి, మైమూరుపేటను.
రు 472-లు, ఖర్చులు రాబట్టుటకు మీరిరువురు 2, 3 ప్రతివాదులుగా చేర్చబడినరనియు, యీదావా ది 13-11 53 ఉ 11 గంటలకు 2 వ జడ్జిగారియెదుటకు వాయిదా వేయబడినదనియు, మీరు హాజరుకావంత ఎక్సుపార్టీగా విచారించి తీర్మానించబడుటయు, యీ నోటీసు Substituted Service Orders ప్రకారం యివ్వబడినదనియు తెలుసుకొనేది
కే. కుప్పస్వామి, ఎం ఏ బియల్
వాది అడ్వకేటు

తక్కువ ధరకి...
ఎక్కువైన బేటరీని కొనండి.

క్రొత్త బేటరీ కొనేటప్పుడు మీరు స్టాండర్డు బేటరీలు ఎందుకు కొంటారో కారణాలు.
1 తక్కువ ధర 2 ఎక్కువ మన్నిక
3 పూర్తి గ్యారంటీ
4 మేరైన తయారీ
5 మనూరు అన్ని క్రొత్త కార్లకు అమర్చబడుతుంది
స్టాండర్డ్ బేటరీలు
రిజిస్టర్డు:
ఎడిసన్ అండ్ కంపెనీ లిమిటెడ్
154 మౌంట్ రోడ్ మద్రాసు 2
బ్రాంచీలు: బెంగుళూరు పర్లింగ్టన్ (పింగిరి) మరియు కొయంబత్తూరు STB 3622.

DIVALI CONCESSION
AT LESS THAN HALF PRICES
Wrist watches made by famous Swiss factories.
WRIST WATCH,
Pocket Watch
Time Piece. Each
Guaranteed 5 Years

Pocket Watch (Austria)	24/-	10/-
Foreign Alarm Timepiece	30/-	14/-
Superior Alarm Timepiece	35/-	16/-

No. 501 Size 7
15 Jewels Rolled Gold 75/- 36/-
15 Jewels „ 20 microns 90/- 40/-

No. 502 Size 10
15 Jewels Waterproof 80/- 38/-
17 Jewels Waterproof 90/- 44/-
21 Jewels Waterproof 120/- 60/-

No. 503 Size 10
6 J chrome case Miraj 42/- 20/-
6 Jewels Rolled Gold 52/- 25/-
15 Jewels Rolled Gold 70/- 32/-

H DAVID Co
Post Box No 11424, Calcutta

రేపల్లెలో చేనేతసత్యాగ్రహం

స్థానికఅధికారులతో జిల్లాకలెక్టర్ సంప్రదింపులు

రేపల్లె, నవంబరు 8: రేపల్లె తాలూకా చేనేత కాంగ్రెసు సత్యాగ్రహులు నిన్న 8 జట్లుగా రేపల్లె తాలూకా ఆఫీసుదారుగా వారిని స్థానిక పోలీసువారు తాలూకా ఆఫీసుకు 200 గజములదూరము అవతలగా తీసుకొని పోయి వదలివేశారు. 144 సెక్షను అమలులో యున్నందున తాలూకాకు చుట్టు ప్రక్కల జనము గుమికూడకుండా పోలీసువారు కట్టుదిట్టము చేస్తున్నారు. తాలూకా చేనేత కాంగ్రెసు కార్యదర్శిని మరి నలుగురిని పోలీసువారు అరెస్టు చేశారు. 15 రోజులు రిమాండులో ఉంచుటకు మేజస్ట్రేటు గారు ఉత్తర్వు చేశారు. ఇటీవలి సత్యాగ్రహం శాంతియుతంగా జరుగుతున్నది.

మొన్న కొయంబత్తూరు జిల్లాకలెక్టరుగారున్ను జిల్లా పోలీసు సూపరింటెండెంటుగారున్ను యిచ్చటికివచ్చి యిచ్చట జరుగుచున్న చేనేతవారి సత్యాగ్రహము విషయమై స్థానిక ప్రముఖులతో సంప్రదింపులు జరిపినట్లు తెలిసినది.

ఈవుదయం తెనాలి డిప్యూటీ కలెక్టరు శ్రీ జోకబుగారు, రాష్ట్ర చేనేత కాంగ్రెసు అర్గనైజింగ్ కార్యదర్శి అక్కలకోటయ్య గారిని యిచ్చట జరుగుచున్న సత్యాగ్రహవుద్యమమును ఆంధ్ర ప్రభుత్వము చేనేత పారిశ్రామికుల రక్షణ నిమిత్తం నిన్న చేసిన ప్రకటనల దృష్ట్యా, నిలువుదల చేయవలసినదిగా కోరినట్లున్ను వారు అందులకు అంగీకరించినట్లు తెలియవచ్చినది.

మిల్లుబట్టల దిగుమతి నిషేధించాలని సూచన

ఆంధ్ర రాష్ట్ర చేనేత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ప్రకడ కోటయ్యగారు ఇచ్చట రేపల్లె తాలూకా చేనేత కాంగ్రెసు వారి చేపడుపబడుచున్న సత్యాగ్రహ సందర్భములో ఇచ్చటికి వచ్చారు వంటచే చీరలు, ధోవతులు చేసేవ పరిశ్రమకు కేటాయించవలసినదిగా ఆంధ్రప్రభుత్వము, కేంద్ర ప్రభుత్వమునకు ప్రాపిపంచుకు శ్రీ కోటయ్యగారు తన కృతజ్ఞతను పలికిబుచ్చారు. అట్లు కేంద్ర ప్రభుత్వము చేయలో పున నిల్వవున్న చేనేతవస్త్రములను అమ్ముకొనుటకు వీలుగా ఆంధ్ర రాష్ట్రమునకు మిల్లుబట్టలు రాకుండా చేయవలసినదిగా ఆంధ్ర ప్రభుత్వము కేంద్రప్రభుత్వమును అడుగవలెనని సూచించారు. ఆంధ్ర ప్రభుత్వము చేనేతపారిశ్రామికుల పోషణ నిమిత్తం తెదపబడ్డేశించిన గంజికేంద్రములవల చేనేత పారిశ్రామికులకు ఎట్టి ప్రయోజనము కలుగదనిన్నీ, గంజికేంద్రములకు ధనముతో సమిష్టి చేనేతకేంద్రములను ఏర్పాటుచేసి పనిలేని చేనేతవారికి పనికల్పించి జీవనభృతి వారికి ఇచ్చిన బాగుండునని శ్రీ కోటయ్యగారు అన్నారు.

రేపల్లె తాలూకా చేనేత కాంగ్రెసు కార్యదర్శి జొన్నాదుల జనపతిరావుగారు 'విశ్వకర్మయజ్ఞము' పాగించుటకై చేనేత కాంగ్రెసు వారుకుటతో కమ్యూనిస్టులు పంప్రదింపులు జరుపుచున్నారని కొన్ని పత్రికలు ప్రకటించిన వార్తలు నిరాధారములని, ప్రజాస్వామికశక్తులను బలహీనపర్చాలని నిరాపత్రియపడుచున్న కమ్యూనిస్టులు, తిరిగిటంతో కలిసిచేనేతకాంగ్రెసుగా స్వనిమారించడం జరగదని' తెలియజేశారు.

గుంటూరు జిల్లా వైద్య సంఘం

గుంటూరు, నవంబరు 8: జిల్లా వైద్యసంఘం వార్షికసమావేశం డా వి ఆర్ శర్మగారి అధ్యక్షతన జరిగింది నూతనంగా జిల్లా వైద్యశాఖాధికారిగ నచ్చిన శ్రీ ఆర్. కె చెట్టూర్ గారికి అధ్యక్షులు స్వాగతమిచ్చారు. డా॥ రాజన్ గారి మరణానికి సభవారు సంతాపం ప్రకటించారు పేదప జిల్లా కార్యదర్శగానికిదినుపవారువెన్నై పైనారు శ్రీయుతులు, ఇ. లక్ష్మీబాబరావు అధ్యక్షులు, యస్ వెంకట్రామయ్య, వి వి అప్పయ్య, జి గోవిందరాజులు, జి జగన్నాథరాజాగార్లు ఉపాధ్యక్షులు, యం. కృష్ణరావు, యం జి పోమయాజులు పంయుక్త కార్యదర్శులు, టి విశ్వేశ్వరరావు కోశాధికారి, వి సుబ్బరాజు కార్యవర్గ అధ్యక్షులు

ఒక స్కూటు శిక్షణకేంద్రం పడపాలని తీర్మానించారు.

గుంటూరులో ఎగ్జిబిషన్ పక్షప్రదర్శన

గుంటూరు, నవంబరు 8: పట్టణ పురపాలక సంఘంవారి ఎగ్జిబిషన్ మరియు ఇండస్ట్రియల్ కమిటీ సమావేశం ఛైయర్మన్ శ్రీ మి తాయారమ్మగారి అధ్యక్షతన నిన్న జరిగింది కమిటీలో 47 మంది సభ్యులను చేర్చుకున్నారు

ప్రదర్శనం జనవరి 1954 లో గాంధీ పార్కులో జరపాలని నిర్ణయించారు. దీని నిర్వహణకు నిలువదగిన తయారీ చేయుటకు గాను ముగురు సభ్యులతో ఒక ఉపసంఘం ఎన్నుకున్నారు

రాజంపేట తాలూకాలో కలరా నిర్మూలన

రాజంపేట, నవంబరు 2 తాలూకాలో కలరావ్యాధి నిర్మూలనకు తాలూకా కాంగ్రెసు యువజన కాంగ్రెసువారు చాలా కృషి చేస్తున్నారు గూడూస్ యింజక్షన్లు, డబ్బు సేకరిస్తున్నారు వ్యాధి పోకిన బీదకుటుంబాలకు భోజన వదుపాయం చేస్తున్నారు ఇంజక్షను యిచ్చే పరికరాలు డాక్టర్లకు ప్రభుత్వం పరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు (స్వ వి)

ఉస్మానియా విద్యార్థుల సమ్మె

వరంగల్లు, నవంబర్ 8: హైదరాబాద్ విద్యార్థి యూనియన్ ఆదేశం మేరకు వరంగల్ ఉస్మానియా కళాశాల విద్యార్థుల జాబాపు 500 మంది నేడు సమ్మెచేశారు. లక్ష్మీలో విశ్వవిద్యాలయ విద్యార్థులపై కాల్పులు జరిపినందుకు నిరసనగా ఈ సమ్మె ఉద్దేశింపబడింది (స్వ వి)

కార్పొరేషన్ బ్యాండు

మద్రాసు, నవంబరు 7 కార్పొరేషను బ్యాండు మేళం 8 వ తేదీ పాయంత్రం 6 6 గంట ముద్దా రేపాంపేట ప్రభుత్వ వ్యవసాయ పనంలోను, 9 వ తేదీ మెరీనా ఐ జి ఆఫీసు కెదురుగాను 10 వ తేదీ మింట్ వీధి జ్యాయ 5 పార్కు నెదురుగాను 11 తిండియార్పేట త్యాగరాయ చెట్టి పార్కు దగ్గిర 12 న, బాగేశ్వరరావు ఘాట్ లోను 13 మెరీనా బీచ్ హౌస్ వద్ద 14 బాగేశ్వరం ఘాట్ వద్ద కచేరి జరుపుతారు.

ఆంధ్రదేశ క్షేమం దృష్ట్యా రాజధాని మారితీరాలి

శాసనసభ్యులకు శ్రీ బంకా చినరామప్పగారి విజ్ఞప్తి

ఉరవకొండ, నవంబరు 2: ఆంధ్ర శాసన క్షేమందృష్ట్యా వివిధపక్షాల శాసన సభ్యులు తీవ్ర కృషి చేసి రాజధానిని విజయవాడ-గుంటూరులకు మార్చితీరాలని శ్రీ బంకా చినరామప్పగారు విజ్ఞప్తి చేస్తున్నారు

ఇది తాత్కాలిక రాజధాని గాదనీ, నెహ్రూపండితుడు విశాలాంధ్ర నిధానాన్ని నిరసిస్తూవుండగా తెంజెల్లో యీ నెల 15 వ తేదీ పాయంకాలం మూడు గంటలకు జరుగుతుంది కర్నూలులో నే ఆంధ్ర రాజధాని ఇకముందు హుడా వుంచే విషయం, రాయలసీమ మహాజనసభకు, రాయలసీమ మహాసభను కలిపి ఒక సంఘంగా యేర్పాటుచేసే విషయంవంటి ముఖ్య సమస్యలు ఆ సమావేశంలో పరిశీలింపబడగలవని రాయలసీమ మహాజనసభ అధ్యక్షుడు ఎమ్ కె రెడ్డిగారు వ్రాస్తున్నారు

పురపాలకసంఘాల టవున్ పానింగ్ ప్రణాళికలు

కర్నూలు, నవంబరు 8: తెనాలి పురపాలక సంఘంవారు శివాజీనగర్, టాగూర్ నగర్, సత్యనారాయణపురం, బుర్లెయ్య చౌదరిపేట, అంజనేయనగర్, వాకాల పేటలకు సంబంధించిన టవున్ ప్లానింగ్ ప్రణాళికలను, ఆ మున్సిపల్ ఆవరణలోని ఇతర ప్రాంతాలకు సంబంధించిన టవున్ ప్లానింగ్ ప్రణాళికలను తయారు చేసి ప్రభుత్వానికి పంపించే గడువు డిసెంబరు 31 వరకు పొడిగించుతూ ప్రభుత్వం ఉత్తరువు లిచ్చింది ఇది విధంగా చిత్తూరు పురపాలక సంఘానికి 1954 మార్చి 31 వరకు ప్రభుత్వం గడువు ఇచ్చింది

భీమవరం తాలూకా స్కౌట్ సంఘం

భీమవరం, నవంబరు 2: తాలూకా స్కౌటు వాయకుల, ఉపాధ్యాయుల సమావేశం శ్రీ వి వి. అప్పయ్యగారి అధ్యక్షతన కళాశాల ఆవరణలో జరిగెను శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి, టి యస్ కర్మగార్లు స్కౌటు ఉద్యమము అవశ్యకత వివరించారు పేదప తాలూకా భారత స్కౌట్సు అండ్ గైడ్సు సంఘం యేర్పరచారు.

శ్రీయుతులు ఇ. లక్ష్మీబాబరావు అధ్యక్షులు, యస్ వెంకట్రామయ్య, వి వి అప్పయ్య, జి గోవిందరాజులు, జి జగన్నాథరాజాగార్లు ఉపాధ్యక్షులు, యం. కృష్ణరావు, యం జి పోమయాజులు పంయుక్త కార్యదర్శులు, టి విశ్వేశ్వరరావు కోశాధికారి, వి సుబ్బరాజు కార్యవర్గ అధ్యక్షులు

ఒక స్కౌటు శిక్షణకేంద్రం పడపాలని తీర్మానించారు.

గుంటూరులో ఎగ్జిబిషన్ పక్షప్రదర్శన

గుంటూరు, నవంబరు 8: పట్టణ పురపాలక సంఘంవారి ఎగ్జిబిషన్ మరియు ఇండస్ట్రియల్ కమిటీ సమావేశం ఛైయర్మన్ శ్రీమతి తాయారమ్మగారి అధ్యక్షతన నిన్న జరిగింది కమిటీలో 47 మంది సభ్యులను చేర్చుకున్నారు

ప్రదర్శనం జనవరి 1954 లో గాంధీ పార్కులో జరపాలని నిర్ణయించారు. దీని నిర్వహణకు నిలువదగిన తయారీ చేయుటకు గాను ముగురు సభ్యులతో ఒక ఉపసంఘం ఎన్నుకున్నారు

రాజంపేట తాలూకాలో కలరా నిర్మూలన

రాజంపేట, నవంబరు 2 తాలూకాలో కలరావ్యాధి నిర్మూలనకు తాలూకా కాంగ్రెసు యువజన కాంగ్రెసువారు చాలా కృషి చేస్తున్నారు గూడూస్ యింజక్షన్లు, డబ్బు సేకరిస్తున్నారు వ్యాధి పోకిన బీదకుటుంబాలకు భోజన వదుపాయం చేస్తున్నారు ఇంజక్షను యిచ్చే పరికరాలు డాక్టర్లకు ప్రభుత్వం పరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు (స్వ వి)

ఉస్మానియా విద్యార్థుల సమ్మె

వరంగల్లు, నవంబర్ 8: హైదరాబాద్ విద్యార్థి యూనియన్ ఆదేశం మేరకు వరంగల్ ఉస్మానియా కళాశాల విద్యార్థుల జాబాపు 500 మంది నేడు సమ్మెచేశారు. లక్ష్మీలో విశ్వవిద్యాలయ విద్యార్థులపై కాల్పులు జరిపినందుకు నిరసనగా ఈ సమ్మె ఉద్దేశింపబడింది (స్వ వి)

కార్పొరేషన్ బ్యాండు

మద్రాసు, నవంబరు 7 కార్పొరేషను బ్యాండు మేళం 8 వ తేదీ పాయంత్రం 6 6 గంట ముద్దా రేపాంపేట ప్రభుత్వ వ్యవసాయ పనంలోను, 9 వ తేదీ మెరీనా ఐ జి ఆఫీసు కెదురుగాను 10 వ తేదీ మింట్ వీధి జ్యాయ 5 పార్కు నెదురుగాను 11 తిండియార్పేట త్యాగరాయ చెట్టి పార్కు దగ్గిర 12 న, బాగేశ్వరరావు ఘాట్ లోను 13 మెరీనా బీచ్ హౌస్ వద్ద 14 బాగేశ్వరం ఘాట్ వద్ద కచేరి జరుపుతారు.

భారత దేశానికి ఉపరాజధాని

శ్రీ అనంతశయనం అయ్యంగారి సూచన

కర్నూలు, నవంబరు 8: ఉత్తర దక్షిణ భారత దేశాలమధ్య ఇతోధిక సమ్మిళిత సంబంధాలు నెలకొల్పడానికి వీలుగా కేంద్రప్రభుత్వాని కొక ఉపరాజధాని నెలకొల్పడం అవసరమని ప్రజాసభ డిప్యూటీ స్పీకరు శ్రీ ఎమ్ అనంతశయనం అయ్యంగారి పేడిక్కడ అన్నారు హైదరాబాదు విశాలాంధ్రకు రాజధాని కావడానికి అవరోధ మేర్పడకుండా హైదరాబాదులో కేంద్రప్రభుత్వం ఉపరాజధాని నెలకొల్పితే బాగుంటుందని హుడా ఆయన పేడిక్కడ మాచించారు హైదరాబాదులో యిటీవల తాను చేసిన ఒక ప్రకటనను వివరిస్తూ శ్రీ అనంతశయనం అయ్యంగారు ప్రత్యేక నిధి ఖర్చుల పద్దుపేళలో ఈ విధ ఇలా అన్నారు:

"భారత దేశానికి హైదరాబాదులో ఉపరాజధాని నెలకొల్పవలసిన విషయానికి చేసుకున్న ప్రాముఖ్యం ఇవ్వడం లేదు కేంద్రమంత్రి వర్గం కొంతకాలం పాటుండి పని చెయ్యడానికి వీలైన ముగ్గురు కేంద్రపాలనాన్ని దక్షిణ భారతంలో ఉపరాజధానిగా ఎన్నుకొనవచ్చు. లోగడ మద్రాసు రాష్ట్ర ప్రభుత్వంలాగా కేంద్రమంత్రి వర్గం కొన్ని కాలాలు కొండలయింతో ఉండకుండలం, వెంకుమీరాబంటే ఏకా ఒక చల్లటి ప్రాంతంలో కొంతకాలం వుండి పని చేసుకుచ్చు ఉత్తర, దక్షిణ భారతదేశాలమధ్య యితోధిక సమ్మిళిత సంబంధాలు పెంపొందే అవకాశాలు కలిగించాలి ప్రత్యేక ద్రవిడస్థాన కాదలకు బాధ్యతారహిత వివాదాలద్వారా యిటువంటి ఏర్పాటుచాలా అవసరం ఒక పేళ హైదరాబాదులో కేంద్రప్రభుత్వ ఉపరాజధాని నెలకొల్పినా కూడా, విశాలాంధ్ర పేర్పాటుచేసి దానికి హైదరాబాదును రాజధానిగా చెయ్యడానికి యిబ్బంది వుండబోదని నా అభిప్రాయం"

ఆంధ్ర రాజధాని విషయం ప్రసావిస్తూ శ్రీఅయ్యంగార్ ఇలాఅన్నారు

"హైదరాబాదు నగరంతో సహా తెలంగాణా జిల్లాలు ఆంధ్ర రాష్ట్రంలో కలవాలనే విషయంలో ఆంధ్రులలో ఏకగ్రీవాభిప్రాయం కనిపిస్తున్నది శాశ్వత రాజధాని హైదరాబాదులో వుండాలి అప్పుడు 10 లక్షల జనాభాతో హైదరాబాదుఆంధ్రలోకల్లా పెద్ద నగరం కావలదు ప్రభుత్వ కార్యాలయాలకొరకు కొత్తభవనాలు నిర్మించవలసిన అవసరం ఉండబోదు గుంటూరు, విజయవాడలలో మూడా రెండు లక్షలకు మించిన జనాభా లేదు భవననిర్మాణానికి అవకాశాలలో మూడా చాలాడబ్బు ఖర్చుపెట్టవలసి వుంటుంది భారత రాష్ట్రాల సమస్య పరిశీలనకు భారతప్రభుత్వం నియమించనున్న ఉన్నతాధికార సంఘం చేయాలన్న సిఫారసుల ఫలితంగా ఒకటి రెండేండ్లలో విశాలాంధ్ర సమస్య పరిష్కారం కావలదనుకొంటున్నాను ఆ సంఘ సభ్యులపెట్టు పశ్నపత్రాలకు సమాధానాలు ప్రకటించ బడగల వనుకొంటున్నాను

"ఈ పరిస్థితులలో వారో తాత్కాలిక రాజధాని గురించి ఆలోచించడంలో అర్థంకనిపించదు విశాలాంధ్ర రాదని వూహించుకొని, శాశ్వత రాజధానిగురించి ఇప్పుడే ఏ నిర్ణయం తొందరపడి చేసి నిర్ణయమవడమే కాక, విశాలాంధ్ర భావనకు అంతులేదనుకు పనైక్య కృషి పాగించడానికి అది అవరోధం కూడా కావలదు"

ఆంధ్రరాష్ట్రానికి శాశ్వత రాజధాని ఇప్పుడే నిర్ణయించవలసి వస్తుంటే నా మనసు పట్ట ఇటీవల తాను హైదరాబాదు వెళ్ళినప్పుడు అక్కడివారిలో ఒకరకమైన ఆందోళన ఎక్కువవలె వున్నట్లు తనకు కనిపించిందనికూడా శ్రీఅయ్యంగార్ అన్నారు ఆంధ్ర దేశాన్ని పటిష్టంచేసి అభివృద్ధిచేసే విషయం పట్ట అన్ని కలవారిందరు ఆంధ్రకు ఇప్పుడే శాశ్వత రాజధాని నిర్ణయం చెయ్యాలనే ఆలోచనకు స్వస్తి చెప్పాలని విజ్ఞప్తి చేస్తూ హైదరాబాదును రాజధానిగా చేసుకొనడానికి పనైక్య కృషి పాగించాలన్నారు

ఒకటి రెండేండ్లు వేచివున్నంతకు మాత్రాన వచ్చే నష్టమేమీ లేదు, విశాలాంధ్ర యేర్పడిన తరువాతి పరిపాలన సమర్థంగా జరగడానికి కర్నూలు విజయవాడ, విశాఖపట్టణములలో ప్రాంతీయ కార్యాలయాలు నెలకొల్పితే బాగుంటుందనికూడా ఈ సందర్భంలో శ్రీ అనంతశయనం అయ్యంగారు అన్నారు

ఎనిమిదవ తరగతి పబ్లిక్ పరీక్ష దరఖాస్తులు

మద్రాసు, నవంబరు 7: హయ్యర్ ఎలిమెంటరీ పాఠశాలల ఎనిమిదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయే విద్యార్థుల వివరాలను గవర్నమెంటు ఎగ్జామినేషన్సు కమీషనరు కార్యదర్శి పేరు శేషాద్రిదాస్ పోను, మద్రాసు రాష్ట్రపు పంపుటకు డిసెంబరు 20 అఖరు తేదీగా నిర్ణయించబడింది ప్రయివేటు విద్యార్థులు మార్చి ఏప్రిల్ 1954లో జరిగేపరీక్షలకు దరఖాస్తులు నవంబరు 30 తేదీ దాటకుండా కార్యదర్శికి పంపాలనీ, ఆంధ్రరాష్ట్రంలోని పరీక్ష కేంద్రాలలో హాజరు కావాలనేవారు పరీక్షలకు రుసుము ఆంధ్రప్రభుత్వ అకౌంటంటు దెగ్గిలించాలనీ గవర్నమెంటు ఎగ్జామినేషన్సు డిప్యూటీ కమీషనరు తెలియచేస్తున్నారు.

'పంశధార ప్రాజెక్టును ప్రణాళికలో చేర్చాలి'

పబ్లిక్ వర్క్సు మంత్రికి లక్ష్మణదాసుగారి విజ్ఞప్తి

కర్నూలు, నవంబరు 4: పంశధార ప్రాజెక్టును పందవర్ష ప్రణాళికలో చేర్చవలసిన అవసరం వివరిస్తూ శాసన సభ్యుడు లుకలాపు లక్ష్మణదాసుగారు పబ్లిక్ వర్క్సుశాఖామంత్రి ఎన్ సంజీవ రెడ్డిగారికొక విజ్ఞప్తి సమర్పించారు ఈ ప్రాజెక్టు నిర్మాణానికి పింగిడితిగిన స్థలమునికూడా దాసుగారు ఆ విజ్ఞప్తిలో సూచించారు-పంశధారాపనికి అవకట్ట నిర్మించడానికితగినస్థలం నిర్ణయించడానికి పరిశీలనలు జరిపించుచునికూడా ఆయన ప్రభుత్వాన్ని అభ్యర్థించారు ఆ విజ్ఞప్తిలో ఇంకా యిలా వున్నది:

"పంశధారా ప్రాజెక్టుగురించి పరిశీలనలు దాదాపు పూర్తయినవి మదనాపురంవద్ద ఆనకట్ట నిర్మించడానికి చాలా ఖర్చవుతుందనీ, ఆనకట్టవల్ల పాతిపట్నానికి ఆటే ప్రయోజనం వుండదనీ తెలిసింది పైగా పాతిపట్నం తాలూకాలో సుక్షేత్రమైన 50,000 ఎకరాలు మునిగిపోతవి దాదాపు అరవై గ్రామాలవారికి పరిశివాసాలు మారిందవలసి వస్తుంది మదనాపురంవద్ద పంశధారాపనికి ఆనకట్ట నిర్మించితే మంపు ప్రమాదం పంధించేసే గ్రామాలు తక్కగలవు అంతేగాక మునిసిపాలిటీ పాలాలు అంతా పారవలసివచ్చినికూడా కాపు సెంగిడివద్ద తనపనికి ఆనకట్ట నిర్మించడంవల్ల పాతిపట్నం తాలూకాకు అనేక ప్రయోజనాలుంటవి"

ఈ విషయమంతా పూర్వధాలంగా పరిశీలించి పంశధారా ప్రాజెక్టును పందవర్ష ప్రణాళికలో చేర్చిస్తానని ఉపముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు లక్ష్మణదాసుగారికి చెప్పినట్లు తెలుస్తున్నది.

అం పు వి

ఉత్తరరైల్వే సలహాసంఘం

కర్నూలు, నవంబరు 8: ఆంధ్రప్రభుత్వంతో సంప్రదించినమీదట కె ఎన్ రంగారావుగారి స్థానే ఉత్తర రైల్వేలో విద్యుద్ధ్వక్తికాళు చీఫ్ ఇంజనీరు శ్రీ ఆర్ వరదాచారిగారిని ఉత్తరరైల్వే సలహా సంఘసభ్యుడుగా కేంద్రప్రభుత్వం నియమించింది

ప్రజారోగ్యశాఖలో ఆసీసైంటు ఇంజనీరుగా పనిచేస్తున్న ఎమ్ వి సూర్యప్రకాశంగారిని విజయవాడనుంచి కర్నూలులోని చీఫ్ ఇంజనీర్ కార్యాలయానికి బదిలీ చేశారు.

పంశధరెడ్డిగారు ఈ సందర్భంలో ఇంకా యిలా అన్నారు:

"ఆంధ్రమంచి మద్రాసుకు చెందిన ప్రభుత్వోద్యోగ వ్యక్తులు నియోగం కొనడానికి అనుమతించాను మద్రాసు ఆంధ్ర రాష్ట్రాలను కలిపి ఆహారమండలా లేర్పరిచే పద్ధతిని రద్దుచేయమని ఆంధ్రప్రభుత్వం భారత ప్రభుత్వాన్ని కోరుతుంది"

గుంటూరు ఎ. సి. కాలేజికి మరొక హాస్టలు

విద్యాశాఖ డైరెక్టరు ప్రారంభోత్సవం

గుంటూరు, నవంబరు 8: ఆంధ్ర క్రైస్తవ కళాశాల రెండవ హాస్టలు 'ఉల్ఫహాలు' విద్యాశాఖ డైరెక్టరు శ్రీ యస్ గోవిందరాజులుపాయుడు గారు అక్టోబరు 28 వ ప్రారంభోత్సవం జరిపారు

ప్రొద్దుటూరు ప్రిన్సిపాలు డా॥ టి ఎస్ పాల్ గారు కళాశాల చరిత్ర వివరించారు డా॥ ఉల్ఫ్ గారు కళాశాల ప్రథమ ప్రిన్సిపాల్ అని చెప్పారు గూడ ప్రిన్సిపాల్ శ్రీ జి రాయ్ స్టార్క్ గారు ఆ మెరికాలో రు 10 లక్షలు వివరాళంగా సేకరించి యీ కాలేజి అభివృద్ధికి తోడ్పడినారని అన్నారు హాలు నిర్మించిన ఇంజనీరు శ్రీ బ్రిల్ గారిని పట్టికుల కెక్కుపరిచారు

శ్రీ గోవిందరాజులు పాయుడుగారు ప్రారంభోత్సవం చేస్తూ సమాజాభివృద్ధికి కొన్ని సంస్థల నిబంధనలు తప్పక పాటించాలని అన్నారు మనంవున్నతి పొందక్రైస్తవ సంఘంలో పెంపొందాలని కోరారు (స్వ. వి)

చెల్లించాలనీ గవర్నమెంటు ఎగ్జామినేషన్ల డిప్యూటీ కమీషనరు తెలియజేస్తున్నారు.

మద్రాసు రాష్ట్ర కలెక్టర్ల సమావేశం

మద్రాసు, నవంబరు 7: మద్రాసు ముఖ్యమంత్రి చక్రవర్తి రాజగోపాలాచారిగారు ఇవాళ ఉదయం సెక్రటేరియట్‌లో మద్రాసురాష్ట్ర కలెక్టర్ల సమావేశం జరిపారు కొందరు మంత్రులు అయాశాఖల కార్యదర్శులు హాజరయ్యారు ప్రజాహిత కార్యాల సమన్వయాన్ని గూర్చి చర్చించవలసిన దని ప్రధాన కార్యదర్శి తెలియచేశారు.

జేయనిపక్షమున చెర్మనుగారే ప్రభుత్వమునకు తెలియజేయవలసిన్నూ తీర్మానములో చేర్చబడినది.

యీ తీర్మానము శ్రీ పొణెం యర్రమురెడ్డిగారు ప్రతిపాదించగా, జనాబ్ షేక్ ఖాజా హుస్సేనుగారు బలపర్చగా, ఏలాటి సవరణలేకనే విశేషగ్రీవముగా ఆమోదింపబడినది.

మునిసిపాలిటీ ఆర్థిక పరిస్థితులను ప్రతిపాదించి కొన్నిచోట్ల పురపాలకసంఘాలు పురపాలక సంఘములకు ఎన్నికపర్చ వలెనని లోగడ 29-9-53 తేదీని కొన్నిచోట్ల ఏకగ్రీవముగా తీర్మానించి, తిరుపతి పురపాలకసంఘాలందు కూడ యీ విషయము ప్రవేశపెట్టి వచ్చినది 2 వ తేదీ పురపాలక ప్రారంభి సమయమున యే కారణము బట్టి పదిరు లెక్కలను పురపాలక సంఘపు ఎదుటకు తేబడలేదని శ్రీ పొణెం యర్రమురెడ్డిగారు చైర్మనుగారు కమీషనరు గారిని రప్పించి సమాధాన మివ్వగలవెనని కోరారు. లెక్కలను హాజరుపరచుటకు అడిటు కాకపోవడమేగాక సిబ్బంది అసమర్థత కూడా ఆలస్యమునకు కారణభూతమైనదనీ, కమీషనరు తెలియజేయుచూ, ఆఫీసు ఎకౌంటెంటునిచ్చి కొన్నిలకు అర్థరుయ్యే భాషలో చెప్పవని కూడ జవ విచ్చారు.

ఆర్థికులకు అర్థమయ్యే భాషలో ఆసే పద్ధతియోగము కేవలం కొన్నిటనే, సభ్యులను తిరస్కరించి బట్టనియము, కొన్నిలు ప్రతీక్ష నెంతకూత్రము పాటించుట లేదనియు, శ్రీయుతులు కొప్పురపు సుబ్బారావు, మంచాల కృష్ణయ్య, భూజాహుస్సేన్ పాహెబుగార్లు విమర్శించారు.

సభ్యులు తమను విమర్శించుటను సహింప జాలమని కమీషనరు గారు చైర్మనుగారికి తమ అభ్యంతరమును తెలియజేశారు.

కొన్నిలు మర్యాదను పాటించక అసభ్యత మాటల ప్రయోగము మానుకు సహింప జాలమని, తక్షణం కొన్నిలు హాలునుండి వెళ్ళిపోతలసినదని చైర్మనుగారు కమీషనరుగార్ని ఆజ్ఞాపించగా, చైర్మను ఉత్తరువులు జారీ చేయుటకు అధికారము లేదని కమీషనరు వాదించారు ఇందుపై ఉభయులమధ్య తీవ్ర వాదోపవాదములు జరిగినవి. పిమ్మట కమీషనరు కొన్నింపాలునుండి నిష్క్రమించారు

ప్రొద్దుటూరు మున్సిపల్ కమీషనర్

పురపాలక సంఘంలో అవిశ్వాస తీర్మానానికి ప్రయత్నం

ప్రొద్దుటూరు, నవంబరు 6 స్థానిక మున్సిపల్ కమీషనర్ శ్రీ జి హరిరావుచౌదరిగారి పరిపాలనపై అవిశ్వాసం ప్రకటిస్తు, వారిని తక్షణం బదిలీ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ, పురపాలక సంఘం లో తీర్మానం ప్రతిపాదించుటకు ప్రయత్నం జరుగుతున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది 20 మంది కౌన్సిలర్లు, పురపాలక సంఘ ప్రత్యేక పనూ చేశాన్ని యేర్పాటు చెయవలసిందిగా కోరుతూ, ఛైర్మనకు నోటీసు అందజేశారని పనూ చేశం బహుశా 12 వ తేదీన జరుగవచ్చునని కూడా తెలుస్తున్నది.

బదిలీ చేయాలని తీర్మానం

"మునిసిపల్ కమీషనరు శ్రీ జి హరిరావు చౌదరిగారి ప్రవర్తన బాధ్యతారహితముగ నున్నదని వారిని వెంటనే యీ మునిసిపాలిటీ నుండి పంపించవలస

'చేనేతవారు ఇతర వృత్తులు గూడా అవలంబించితే మంచిది'

పరిశ్రమకు ప్రభుత్వం శాశ్వతరక్షణ ఇవ్వగలగడం సాధ్యంగాదని మంత్రి కోటిరెడ్డిగారి ప్రకటన

(స్వకీయ విలేఖరి)

బ్రాడ్డుటూరు, నవంబరు 8 "అంచు ధోవతులు, రంగుచీరలు ఉత్పత్తి చేసే చేనేతపరిశ్రమకు శాశ్వతంగా పన్నులు, చేనేతపరిశ్రమకు శాశ్వతి రక్షణ సమకూరదు. మిల్లులు పూర్తిగా మూసివేయుట సాధ్యంగాదు మిలుల వారు చేనేతవారు నిలువలేరు కాబట్టి చేనేతపారిశ్రామికులు కేవలం వృత్తిమీద ఆధారపడి, గ్రామములకు తిరిగి బతికిరక్షణలనుగూడా అవలంబించి తమ సమస్యను పరిష్కరించుకొనుటకు ప్రయత్నించాలి" అని ఆంధ్ర రెవెన్యూమంత్రి శ్రీ కడప కోటిరెడ్డిగారు నేడిక్కడ చేనేతపారిశ్రామికుల యువజనులు విషయం ప్రకటించారు.

శాశ్వతరక్షణ ప్రభుత్వం కల్పించుట సాధ్యంగాదనిఅంటూ, శాశ్వతంగా చేనేతపారిశ్రామికుల గంజి కేంద్రములు మడుపుటకు ప్రభుత్వం ఉత్తర్వులు యిచ్చినదని మంత్రిగారు తెలియజేశారు.

కోటిరెడ్డిగారు యీ మధ్యాహ్నం అర్జగడ్డమండి యిక్కడికి వచ్చారు. స్థానిక కాంగ్రెసుకార్యకర్తలు, పట్టణ ప్రముఖులు వారికి ఘనంగా స్వాగతమిచ్చారు

కోటిరెడ్డిగారు స్థానికకార్యకర్తలు శ్రీ కె. కాలకాల యాదిరెడ్డిగారిగృహమునకువెళ్లి వారితో కొంతసేపు ముచ్చటించారు

గ్రామసౌకర్యము మంత్రిగారికి వినతిపత్రమును సమర్పిస్తూ, పన్నులు వసూలు కావడంవలన వారికి తీవ్రమైన కష్టనష్టములు యివ్వవలసియున్నవి, గ్రామములకు అధికాన్నము వచ్చినప్పుడు పన్నులవసూలుకు దుర్భిక్షముగా మన్నదనియూ, కాబట్టి తమ యిబ్బందులను పరిష్కారము చేయవలయునని కోరారు పన్నులవసూలు నిమిత్తము లేకుండా వారి తరఫున విద్యుత్సరఫరా సాధ్యమవునియూ, యీ విషయమై అధికారులకు తెలియజేసెదనని మంత్రిగారు జవాబిచ్చారు.

మునిసిపల్ చైర్మన్ శ్రీ జాటూరు వెంకటసుబ్బయ్యగారు మంత్రిగారికి కలుసుకుని ప్రస్తుతపరిస్థితులలో మున్సిపల్ కౌన్సిళ్లను రద్దుచేయుట ఉత్తమమని చెప్పారు.

బ్రాడ్డుటూరు టౌను లో అపరిపక్వ బాంకు చేనేత పారిశ్రామికులకు దాదాపు లక్ష రూపాయలవరకు అప్పుగా యిప్పియున్నారనియూ, వృత్తి వదలిపెడుతూ వుండటంవలన పారిశ్రామికులు గంజి కేంద్రాలలో గంజికాసుటయే కిరణ్యమైనదనియూ, యీ క్లిష్ట పరిస్థితులలో బ్యాంకు అప్పు వాయిదా మొత్తములు చెల్లించలేక యున్నారనియూ, యిట్టి పరిస్థితి రాష్ట్రమంతటా ప్రబలియుండడం మూలంగా సహకార సంఘములకు తీరనిలోటు కలిగి అవకాశము లున్నవి కనుక, చేనేత పారిశ్రామికులకు చేయూతి కొరకుగాను అవసరమని శ్రీ పరిత్యాగరాయనగారు తెలియజేశారు

కొన్నిలు మాజీ సభ్యులు శ్రీ టి పరపాకెడ్డిగారు మంత్రిగారిని కలుసుకుని ఆంధ్ర ప్రభుత్వం నీటివసతుల కొక్కడగా కల్పించదలచియు నియు, కాపీ కాలువ విస్తృతము చేయవలెనని కోరారు.

ప్రభుత్వ ఇంజర్లు పొరుచేసే లీడ రైతులపై ప్రభుత్వం అధిక పెనాల్టీలు విధించినారనియు, పంటలు పండక పోవడం మూలంగా పెనాల్టీలు చెల్లించ వందున జరుపుల చేసినారని యీ విషయంలో ప్రభుత్వం తగ్గింపు తీసికోవలయునని కోరారు.

మంత్రిగారు యీవిషయంలోతగిన శ్రద్ధ తీసికొందునని హామీ యిచ్చిరి

మంత్రిగారికి స్థానిక వ్యాయవాది శ్రీ వి. కొండారెడ్డిగారింట్లో విందు యేర్పాటుచేశారు

యర్రగుంట్లలో స్వాగతము

బ్రాడుటూరు నుండి వేంపలెకు పోయే మార్గములో యర్రగుంట రహదారి బంగళాయందు ఎర్రగుంట్ల పౌరులు, పరిసర గ్రామవాసులు ఘనమైన స్వాగతమిచ్చారు.

యిద్దుట జరిగిన బహిరంగ సభలో శ్రీ భూతిపురి వారాయణస్వామిగారు యర్రగుంట్ల పంచాయతీబోర్డు తీర్మానం ఒక పద్నాలవక్రమము సమర్పిస్తూ యర్రగుంట్లకు మంచి నీటి పథకము చేయు విన్నవించారు కోడూరు గ్రామప్రజలు తమకు నీటి పారుదల హక్కులు కలుగజేయవలయునని మనవి చేసి కొన్నారు.

మంత్రిగారు ప్రజల స్వాగత పత్రములకు సమాధానమిస్తూ కంట్రోళ్లలోటు పాటును వివరించారు. దేశం సుభిక్షముగా నుండే పరిస్థితులు కన్పట్టుటవల్ల ప్రభుత్వం కంట్రోళ్లు రద్దుకు తలపెట్టుచున్నదని, బహుశా త్వరలోనే పంథివసువియు తెలియగలదని తెలియజేశారు.

గ్రామప్రజల కష్టములు తమకు పంపుగారుగా తెలియుచునియు, వాటి నివారణకై తా ముకృషి చేయుచున్నామని అన్నారు.

కండిగోట ప్రాజెక్టు నిర్మాణం విషయం ప్రస్తావిస్తూ, తుంగభద్రా నదీ నీరుగాని, కృష్ణానది నీరుగాని, పెన్నానదిలోకి ప్రవహింపజేసేవిషయమే కండిగోట ప్రాజెక్టు నిర్మాణము పొద్దుగుపియనియు, లేనిచో కాళ్వతి జలధార మండెదనియు, యీ విషయం ప్రభుత్వం పరిశోధన చేయుచున్నదనియూ, పొద్దుమైనంత త్వరలో దీని నిర్మాణమునకు ప్రభుత్వము కృషి చేయుననియు, ప్రాజెక్టులవలన లాభపడే రైతులు ఎక్కువ పన్నులు చెల్లించ వలసివస్తుందనియు, తెలియజేశారు. కాపు అభివృద్ధి విషయంలో కూడా ప్రభుత్వం శ్రద్ధ వహిస్తున్నదనియు శెలవిచ్చారు.

ఆంధ్ర రాష్ట్రములో పశల పంపత్తులు కలవనియూ, వాటి ఫలితములను అనుభవించుటకు ప్రజల సహకార మత్యవసరమనియు విజ్ఞప్తిచేశారు తిరుపతి చేంపలెకు వెళ్లారు

మద్రాసు చేనేతవారికి గంజి కేంద్రం

మద్రాసు, నవంబరు 7 మద్రాసు కార్పొరేషనువారు నిన్నటి రామస్వామి మొదలియార్ తీర్మానములో చేనేతవారికి గంజికేంద్రాన్ని ప్రారంభించారు 145 మంది ఉన్న 36 కుటుంబాలవారు గంజికేంద్రాలకు రావడానికి పేర్లు నమోదు చేయించుకున్నారు

పెండరు నోటీసు

ఈ దినుక కడపరచిక పనికి నీలం చేయబడిన పెండర్లు పులివెంద్ల పంచాయతీ ఆఫీసువద్ద 12 11-53 తేదీ మధ్యాహ్నము 4 గంటలవరకు యీ దినుక పంతకము చేసినవారికే తీసుకొనబడును యితర వివరములు పంచాయతీ ఆఫీసు పనిచేయుకాలములో తెలుసుకొనవచ్చును.

వారపు మార్కెటు కాంపౌండు గోడల రిపేరి యిష్టిమేటు మొత్తం రు 4000/- ధరావత్తు రు 200/-

ప్రతి పెండరుదారు ధరావత్తు కైకముచెల్లించి పెండరు పంపవలెను

పి అంజనేయులు,

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ -యిన్-ఛార్జి, పంచాయతీబోర్డు ఆఫీసు, పులివెంద్ల

దక్షిణ రైల్వే.

"బెజవాడ బిల్లా - మద్రాసు - బెజవాడ వార్డు-టిస్ట్‌లైసు పైని పనులకు రాతికంకర దొరుకజేసి, రవాణాచేయుటకు పెండర్లు"

1. రీజనల్ ఇంజనీర్, దక్షిణ రైల్వే, రాయపురం, మద్రాసు - 13 వారు, పైన వివరించిన పనులకు 1953 సం॥ నవంబరు 27-వ తేదీ శుక్రవారము మధ్యాహ్నము 12 గంటలవరకు సీలు చేసిన పెండర్లు ఆంగీకరింతురు.

2. పెండరు నిర్దిష్ట ఫారములో వుండవలెను. పదరు పెండరు ఫారములు పెట్టు 1 కి॥ రు. 10/-ల వంతున్న రీజనల్ అకౌంట్సు ఆఫీసరు,మద్రాసు-3, తిరుచినాపల్లి లేక మైసూరు వారికి చెల్లించిన రశీదును జాబులు పరిచి రీజనల్ ఇంజనీరుగారి ద్వారా ఫారములు పొందవచ్చును ఎట్ట పరిస్థితిలోను పెండరు ఫారములు ఖరీదు వాపసు యివ్వబడదు

3. పెండరు ఫారములు 1953 నవంబరు 26-వ తేదీ గురువారము మధ్యాహ్నము 3 గంటలవరకు జారీచేయబడును

4. పెండరదారు తమ పెండర్లతో రాబడిపత్రము చెల్లుబడి పర్టిఫికేట్లును అమ్మకము పన్ను చెల్లించిన పరిశీలనున్నూ కంపనీ తమ ముద్రియు ప్రయోగపు కాకపెమలు యివ్వబడినవి తెలుసుకొనవలెను.

5. రు 4000/- బయానా క్రింద ముందుగా రీజనల్ అకౌంట్సు ఆఫీసరు మద్రాసు-3, తిరుచినాపల్లి లేక మైసూరు వారివద్ద చెలించవలెను బయానా సొమ్ము చెలించుటకు ఆఖరు తేదీ 1953 నవంబరు 26 గురువారము సా॥ 3 గంటలు.

6. కనీసపు పెండరుగాని మరియు పెండరు గాని అంగీకరించవలసిన బాధ్యత రీజనల్ ఇంజనీరుగారికి లేదు

గ్రామ సహకార పరపతి సంఘాలు

సకలార్థ సంఘాలుగా మారాలని ఎన్.సత్యనారాయణగారి సూచన

(ఆంధ్రపత్రిక విలేఖరి)

ఏలూరు, నవంబరు 8 ఏలూరు కేంద్ర సహకార బ్యాంకు రజతోత్సవం సందర్భంలో, శ్రీ సరసింహదేవర పత్యాగరాయనగారు ఉపన్యసిస్తు సహకారోద్యమ స్వరూపంలోను, స్వభావంలోను పూర్తియయిన మార్పు రావాలని, యిది జరగాలంటే, గ్రామ సహకార పరపతి సంఘాలను సకలార్థ సంఘాలుగా మార్చాలని సూచించారు

గ్రామసహకారపరపతి సంఘంలో గ్రామస్థులలో విశ్వాసం పెంపొందించి వారి నిలవ ద్రవ్యాన్ని ఆకర్షించాలని, సత్యనారాయణగారు అన్నారు

తమ ప్రసంగంలో యింకా యిలా చెప్పారు - "ఆంధ్రదేశంలో సహకారోద్యమం 1904 లో ప్రారంభమైంది ప్రస్తుతం ఆంధ్రలో 10,000 సహకార సంఘాలున్నాయి వాటిలో 6000 సంఘాలు గ్రామీణ సహకారపరపతి సంఘాలే ఈ సంఘాలన్నీ రెండు ప్రపంచ యుద్ధాలతరువాత 1930 నుండి 1940 వరకూ దేశాన్ని అవరించిన ఆర్థిక దుస్థితిలో తిట్టుకోళ్ళ నిలబడగలిగాయి ఈ సంఘాలన్నీ రైతుసేవయనే విధానంక్రింద, ఒక గ్రామానికి చెందేటట్లుగానూ పరపతి సంఘాలుగా మాత్రమే వ్యవహరించేటట్లుగా ఏర్పాటుచేయబడాయి. ఇవి యిన్ని పంటత్పత్తులమండీ పనిచేస్తున్నా, యింకా బలహీనంగానే ఉంటున్నాయి. దీని పుదాయలు బలపడలేదు.

కారణంపేటి నిర్మాణం అప్పటినుండి జరగడమే పేటికి స్థానికంగా దేవాలయాలు లభించడం గాని, వారికి ప్రజల విశ్వాసం మూలగొన కలగడం గాని జరగలేదు ఇవన్నీ ఎండ్లతిరుగుడి ఏకొందరి చేతుల్లోనో ఉండడమే గాని, కొత్తరక్తం వారిలోకి ప్రవహించడం ఆగిపోయింది. ఈ పరిస్థితి అన్నీ విచారించి శ్రీ విజయరాఘవాచారి కమిటీవారు, తూప్రసైటిల నిర్మాణం పూర్తిగా మారిపోవాలని సిఫార్సుచేశారు సహకారోద్యమంలో పైభాగంలో ఉన్న పంపిణీ అసహకార సొసైటీలు బ్యాంకులు, స్టేటు బ్యాంకూ బాగానే పని చేస్తున్నాయి గాని, పిటన్నింటికీ పునాదియైన ప్రాథమిక సంఘాలు మాత్రం బలహీనంగానే ఉంటూవచ్చాయి రెండవ ప్రపంచ యుద్ధానంతరం పీట ఆర్థికపరిస్థితులలో కొంత అభివృద్ధి వచ్చింది వ్యవసాయద్వారా పంటలకు ధరలు బాగా పలకడంవల్ల రైతుల స్థితి బాగుపడింది పాతి బకాయి లన్నీ పనాలై, సొసైటీలు ప్రస్తుతం అభివృద్ధి కరంగానుండాయి. సొసైటీల వాయిదా మీరిన బకాయిలు కూడా చాలవరకు తగ్గిపోయాయి. ఈ విధంగా పరిస్థితులు మారినా, సొసైటీలు తమ వ్యాపారం నిమిత్తం గ్రామాల వెలుపలినుండి వచ్చే ధన సహాయం మీద ఆధారపడడం మాత్రం తప్పలేదు అలా కాకుండా అవి స్థానిక బలంమీద ఆధారపడే దాకా- అనగా అవియివ్వవలసిన ఋణాలకు సరిపడేటంతి ద్రవ్యం స్థానికంగా కే వాటికి లభించేదాక అవి బలపడి నట్లెంచడానికి వీలులేదు

అదేకాక సంఘాలు ఋణాలివ్వడమే కాక, తమ కృషి ద్వారా ధనికులలోనూ, పేదల్లోనూ తమపై విశ్వాసం పెంపొందించుకొని, వారి నిలవ ద్రవ్యాన్ని ఆకర్షించాలి ఆ విధంగా గ్రామస్థుల విశ్వాసాన్ని సంపాదిస్తే ప్రస్తుతం గ్రామాల్లో బయటకు కాకుండా ఉండిపోతున్న పెట్టుబడి ద్రవ్యాన్ని అవి పైకి లాగగలవు ఈ విధంగా నిధానంగా ఉన్న పెట్టుబడి ద్రవ్యాన్ని పైకి లాగితే, గ్రామాల ఆర్థికస్థితి పెంపొందటమే కాకుండా, సహకారం ద్వారా వ్యవసాయాభివృద్ధి, గ్రామ పరిశ్రమల పెంపు, వ్యవసాయోత్పత్తి లాభకరంగా విక్రయదలచేయడం మొదలైన అనేక కార్యక్రమాలు అవలంబించుటకు వీలౌతుంది

ఈ భారాన్నంతా వహించేందుకు ప్రస్తుత మున్న బలహీనమైన ప్రాథమిక సంఘాలకు శక్తిచాలదు ఇందు నిమిత్తం సహకారోద్యమ స్వరూపంలోనూ, స్వభావంలోనూ పూర్తియైన మార్పు తప్పక రావాలి ఇది జరగాలంటే విజయరాఘవాచారి కమిటీవారు రిజర్వు బ్యాంకువారు సూచించిన విధంగా, ఈ గ్రామ సహకార పరపతి సంఘాలను సకలార్థ సహకార సంఘాలుగా మార్చడం, వానిని తమిళనాడులయిలిటీ సంఘాలుగా ఏర్పర్చడం, వానిని ఒక గ్రామానికి గాక, కొన్ని గ్రామాల సమూహానికి విస్తరించేట్లు చేయడమే మార్గం. అప్పుడే సహకార రూరల్ బ్యాంకులు పంచవర్ష ప్రణాళికలో ఆశించబడిన విధంగా బాధ్యతలను వహించే శక్తి కలిగి కొత్త అప్పుడే అని కమ్యూనిటీ ప్రాజెక్టు ప్రాంతాలలో గ్రామాభివృద్ధికి ఇతోధికంగా తోడ్పడగలుతాయి

ఈ పద్ధతికి ఆదర్శంగా ప్రస్తుతం ఆలమూరులోనూ, పశ్చిమ దేవలలోనూ రూరల్ బ్యాంకులు పనిచేస్తున్నాయి

ఆంధ్ర ప్రభుత్వం ఈ విధానం ద్వారానే, రష్యాలో సహకారోద్యమాన్ని బలీయంచేసి, మన గ్రామములు మహాత్మ్యం కలిగించిన విధంగా, భూభాగ్య సంపన్నంగా చేయవలసి ఉన్నది. అన్నారు.

పాన్‌ముంజాన్ రహస్య సంప్రదింపులు

దక్షిణకొరియాకు స్థానం

పాన్‌ముంజాన్, నవంబరు 7: ఈ వేళ కమ్యూనిస్టు, మిత్రరాజ్య ప్రతినిధులు వెంటనే పారిగా రహస్య సమావేశంజరిపి కొరియా రాజకీయ సమావేశపు ఏర్పాటవిషయమై చర్చించారు ఇందులో దక్షిణకొరియన్ ప్రతినిధి కర్నల్ యంగ్ పాల్గొన్నాడు

ఖైదీలచేత భారతఉద్యోగుల తాత్కాలిక 'నిర్బంధం'

వ్యవకాశాలకివాద విరాకరిస్తున్న అమెరికన్, బ్రిటన్, దక్షిణకొరియన్ ఖైదీలు ఈ వేళ ముగ్గురు భారతీయోద్యోగులను బాలురు కంటలపేపు తాత్కాలికంగా నిర్బంధించారు అన్నిఖైదీల శిబిరాల్లోనూ మంచిదని పేరుపొందిన ఈ శిబిరంలో ఇది జరగటం ఆశ్చర్యం కలిగించింది తిటస్థ సంఘస్థానీయులేని, ఇతర పక్షములను కలుసుకుని ఒక మహజర్ ఇవ్వవలచామనీ, వారు రాగానే ఈ ఉద్యోగులను విడిచిపెడతామనీ ఖైదీలు చెప్పి, వాళ్లు రాగానే ఉద్యోగులను విడిచిపెట్టారు

తటస్థ సంఘానికి వాళ్లు ఇచ్చిన మహజర్‌లో మిత్రరాజ్యాలు, ముఖ్యంగా అమెరికన్ ప్రభుత్వం దౌర్జన్యాలు జరిపించటానికి పుట్టలు ఎన్నుకున్నట్టు ఆరోపించబడ్డది ఖైదీలకు బంధువుల మొదలైనవాళ్లు దగ్గరనుంచి ఉత్తరాలను సంపటానికి ఇచ్చిన అవకాశాన్ని అమెరికన్లు దుర్వినియోగపరుస్తున్నారనీ, వాళ్లుపంపే వాటిలో బంధువులనుంచి వుత్తరాలకు బదులుగా ప్రచార గ్రంథాలు మాత్రమే ఉంటున్నవనీ, ఆ మహజర్ పేర్కొన్నది వ్యతిరేకత రాదలచిన సైనికులందరినీ పెన్సెంనుంచి పారిపోయిన బాల్షికింద జయకడతామని ఒక పెద్ద బోర్డుగి అన్నట్లుగా ప్రకటించిన ఒక దినపత్రికను తమకు అమెరికన్ అధికారులు పంపినట్లు ఈ ఖైదీలు ఆరోపించారు

భారతీయ కాపుదారిదళం అనుత్తరాలను, పుస్తకాలను సరిగా పెట్టార్ చేయటంలేదనీ, అమెరికన్ పత్రికా పత్రికలే తప్ప కమ్యూనిస్టు పత్రికా పత్రికలను ఇవ్వటంలేదనీ వారు విమర్శించారు.

రష్యా విప్లవ వార్షికోత్సవం

మాస్కో, నవంబరు 7: ఈ వేళ ఉదయం రెడ్ స్క్వేర్‌లో జరిగిన సోవియట్ విప్లవ వార్షికోత్సవ విన్యాసాల్లో ప్రాధాన్యత పొందిన వాటికి ప్రజలకు లభించింది. వాయుకుల వేదికముందునుంచి వరసగా నడిచివెళ్ళేవారిలో వాయుధబలాలకు ఇంతవరకూ ఎక్కువ వ్యక్తిగత ఇవ్వటం జరిగింది కాగితపేళకూత్రం వాయుధబలాల ఊరేగింపు 25 నిమిషాలు సాగింపు చేయబడి, ఆ తరువాత 4 గంటలవేపు వివిధప్రదర్శనల్లోనూ పని చేసే సోవియట్ ప్రజల వూరేగింపు జరిగింది

ఊరేగింపు వందవాలను అందు కుంటూ సోవియట్ అధ్యక్షుడు మార్షల్ వొరోషిలోవ్, ప్రధాని మాలెంకోవ్ విదేశాంగమంత్రి మాలటోవ్, వ్యవసాయ పంపిణీశాఖల సుప్రీం డైరెక్టర్, సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి అయిన క్రుష్చేవ్, రక్షణ మంత్రి బుల్గనిన్ ప్రభృతి వాయుకులు వెనక, పాలక సభ్యులు ఉన్నారు

ఈ ఉత్సవాలకు పంపంధించిన ప్రధానోపన్యాసాన్ని రక్షణ మంత్రి మార్షల్ బులగనిన్ చేశారు రష్యాదిగ్గజకు అమెరికా తన యుద్ధప్రణాళికను పెంచుకుపోతున్నందువల్ల రష్యా తన వాయుధబలాన్ని పెంపొందించవలసి వస్తున్నదని అయన ఉద్ఘాటించారు ఇటీవల జరిగిన కొరియా విన్యాసాల్లో సోవియట్ వాయుధబలాలు అధునికాయుధాలతో తమ నైపుణ్యాన్ని పరిశీలించుకున్నవని అయన తెలియజేశారు అంతర్జాతీయ సమస్యలను పరిష్కరించుకు వెందుకు సోవియట్ యూనియన్ చేస్తున్న ప్రతిపాదనలకు పశ్చిమ రాజ్యాలు అనుకూలించటం లేదని అన్నారు. మార్క్స్, ఎంగెల్స్, లెనిన్, స్టాలిన్‌మార్గంలో సోవియట్ ప్రజలు ముందుకుపడుతున్నారనీ, వారు ఆశయాలనీ అయన ఉద్ఘాటించారు

భారతప్రధాని సందేశం

మాస్కో, నవంబరు 7: మాస్కో నగరం ఈ వేళ 1917 విప్లవ 36 వ వార్షికోత్సవం జరుపుకున్నది భారత ప్రధాని పండిత జవహర్ లాల్ నెహ్రూ ప్రధానికి ఉభయదేశాల మైత్రి చిరస్థాయిగా ఉండి శాంతిస్థాపనకు తోడ్పడగలదని కోరుతూ ఒక సందేశాన్ని పంపినట్టు మాస్కో రేడియో చెప్పు నల్లడించింది

ఉత్తరకొరియా ప్రధాని కూడా అభినందనలు తెలియజేశారు.

ఆంధ్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

మద్రాసు, నవంబరు 8: ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఓబుళంపల్లి పుల్లారెడ్డిగారు నిన్న సెక్రటేరియట్‌కువచ్చి పూర్వమిత్రులను పలకరించారు ఆంధ్రహైకోర్టు ప్రధాన న్యాయమూర్తి కొకాల వెంకట రాజమన్నారుగారిని మొన్న చూశామను ఇవాళ పొయింతం మద్రాసు ముఖ్యమంత్రిని కర్నూలు వెడుతున్నాను.

రాష్ట్రాభ్యుదయం: ఇంజనీర్ల కర్తవ్యం

(1-వ పేజీ తరువాయి)

"ఆంధ్రులు తమపరిస్థితులు చక్కదిద్దుకొను అవకాశం లభించినకి నీతివియమములుగల్గి సుశిక్షితులై ఆంధ్ర రాష్ట్రము సంపత్సమృద్ధమై విలసిల్లి ఇతర రాష్ట్రములకు తిలమాదిరమువలె తీర్చిదిద్దవలె"నని ప్రబోధించారు

హాస్టలు ప్రాంగణములో ఏర్పాటుచేయబడిన కళాశాల ప్రిన్సిపాల్ హాస్టలు వార్డెన్ అయిన శ్రీ ఆర్ హెచ్ పి హోల్లోమన్‌గారు అధ్యక్షతన వహించారు యూనియన్ కార్యదర్శి నివేదిక చదువుచున్న హాస్టలుకు కావలసిన వసతులు తెలియపరిచారు

శ్రీ విశ్వనాథంగారు తమకళాశాలకు యువకళాకారులకు కృతజ్ఞత తెలిపి ఇలా ప్రసంగించారు:

"మనము చిరకాలముగా వాంఛించిన స్వరాష్ట్రము సాధింపగలిగినదాని పటిపరిస్థితులు చక్కగలేవు ఆర్థికముగా లోటురాష్ట్రముగా ఉన్నదనిలేనిది రెండుకోట్ల ఆంధ్రులకు రెండున్నర కోటు లోటు యిదిగాక ఉమ్మడి రాష్ట్రమునకుగల 60 కోట అప్పులో మనము 28 కోట్లయిన పంచుకొనవలసివచ్చిన రాష్ట్రవితరణను తొ ఈ బాధ్యతి మన పై పడినది ప్రోత్సాహములేక అభివృద్ధి జరుగకుండ రాష్ట్రము పాల కళాశాలనిర్మించి బద్ధకస్థులు కావలెను మన రాష్ట్రములో పారవంతమైన భూమి గలదు గోదావరి కృష్ణ, పెన్న, పంథార వంటి మహానదులు జలసమృద్ధి గలదు ఉత్సాహముతోను భక్తియుతి మనగను కష్టించి పనిచేయగల శక్తి మూర్తులను ప్రజలకు కొదువలేదు. ప్రజలు ప్రభుత్వమునకు చెల్లించవలసిన పన్నులు క్రమముగా చెల్లించవలెను. చేసినపనికి తగినంతధనము పనిచేసినవారికి గాని ఒకరూపాయపనిచేసి పదిరూపాయలు పొందినాడుట సహించరానిది అధికారులు ఋజువర్తనులై తమ ధర్మమును అక్రమాలకు పాల్పడక, ప్రభుత్వసమయ నిక్రమముగా నిర్వహించవలెను, దుర్వారాకాకుండా మాయుట వారివిధి ప్రజలు అధికారులు వారివారి ధర్మములను నీతివియమములు గలిగి నిర్వహించుచో ఈ లోటు, ఈ అప్పుతీర్చి రాష్ట్ర కార్యక్రమము అభివృద్ధి కొందువలుట సందియము లేదు"

అనంతపురము అకాల కారణములవల్ల ప్రాముఖ్యమునకువచ్చినది ఇది పరకే పలువురు మంత్రులు ఇరవకిక్షిచ్చియుండురనుకొంటిని కాని రక్షణకు ధ్వజముపలె పనిచేసి ముందుగా వచ్చుట తిటస్థించినది.

మీ కార్యదర్శి తమ, నివేదికలో అనేకపొరపాటులు కావలెనని కోరారు వాటిని పెన్సిలుతో మంజూరుచేసి మిమ్ములను పంతొమ్మిదిపెట్టుస్థితి లో కొందుకు చింతిస్తున్నాను లోటురాష్ట్రమగుటచేతను మీరాకలు కాకాళ పంపబాధించినవి కాబట్టి లోటు యేకారణము కాని అంతమాత్రము చేతనూ నిరుత్సాహ పడనవసరము లేదు కళాశాలలోను హాస్టలులోను ఇంకను ఎక్కువమంది చేరుటకు అవకాశములు కలిందవలెనియనీ, రాయలసీమ కళాశాలలు ఆంధ్ర యూనివర్సిటికి అనుబంధమొందక పడినవి విద్యార్థి సంఖ్య కలిగి విద్యాకేంద్రమగు ఇచ్చట ఫీజు కన్నా, కెమిస్ట్రీ, మేథమాటిక్సు మొదలగు వాటిలో బోధన గ్రాడ్యుయేటులతోనున్నలు ఏర్పాటుచేసి దీనిని ఆంధ్ర యూనివర్సిటీ అనియనీ, అటస్థలమునకు సాగు పోలీసు అస్పత్రి స్థలము ఇస్తేయనుటకు పోలీసు వైద్యశాలవారి అంగీకారము కావలెను మీకోరికలన్నియు ఆయాశాఖల అధికారులనును, మంత్రులనును ఎరుకపరచెదను" అని విశ్వనాథంగా రన్నారు.

యువకులు తమ ప్రతిభా విశేషములు బయల్పరచవలసిన సమయమూవచ్చెనని కృష్ణరాయలు తిమ్మరుసులను స్మరించుకొని తృప్తిపడక మీ శక్తికొలది రాష్ట్రాభివృద్ధికి కృషియొనర్చి ఆంధ్రుల కార్యదక్షతను ప్రదర్శింపగలరని కోరుకున్నాను వచ్చారు

కార్యదర్శి వందనములతో జాతీయ గీతాలాపనతో కార్యక్రమము ముగిసినది (స్వ వి)

పట్టణ న్యాయవాది సంఘ విన్నపం

నిన్న మధ్యాహ్నం రెండు గంటలకు అనంతపురం న్యాయవాది సంఘంవారు న్యాయశాఖామంత్రి విశ్వనాథంగారిని సన్మానించారు వారి కొక విజ్ఞప్తిని సమర్పించారు క్రిమినల్ కేసులు పెద్దుగానున్న కారణంచే పనే కోర్టును శాశ్వతముగా నుండవలెనియనీ, న్యాయవాదులకును కక్షిదార్లకును అనుకూలముగా నుండుటకై రెండు మునిసిఫ్ కోర్టులను ఇచ్చట నే ఉంచుట కావలెనియనీ అందులో ఒకటి మరియొకటి పోలీసు కోర్టుగా మార్చుట కాలాగ ఇబ్బంది కల్గించునియనీ విజ్ఞాపనలో తెలుపుకొన్నారు

ధర్మపురం క్రమఖులు కొంతకు మునిసిఫ్‌కోర్టు మరల ధర్మపురమునకు మార్చవలసినదిగా కోరారు

రాయదుర్గం ఎం ఎల్ ఎ శ్రీ జి జాగధూమణంగారు బళ్లారి నిచ్చిన్నమునో రాయదుర్గము ప్రాధాన్యతకు తగిన పనియనూ అచట మునిసిఫ్ కోర్టును స్థాపించుచో అనుకూలముగ నుండు పనియనూ తెలిపారు. పై విజ్ఞాపనలలో తెలిపిన విషయములు పూర్వదాసముగా హైకోర్టువారితో సంప్రతించి ఉచిత రీతిని చేయగలమని మంత్రిగారు తెలియజేశారు.

రాజధాని సమస్యపై అవిశ్వాస వాతావరణం

ప్రెసిడెన్సీ కళాశాల ఆంధ్ర రాష్ట్రావతరణ ఉత్సవాలలో గోపాల రెడ్డిగారి సలహా

మద్రాసు, నవంబరు 8 "కర్నూలు ఆంధ్రరాష్ట్ర తాత్కాలిక రాజధాని అని ఆంధ్ర శాసనసభ్యులు నిశ్చయించారు కొద్ది కాలంలో హైదరాబాదు భవిష్యత్తునుగూడా నిర్ధారణచేసేవరకూ ప్రయత్నకర్తవ్య విచారణ సంఘం రానున్నది వారి సిఫార్సులేమో తేలాక వారు విశాలాంధ్ర నిర్మాణానికి సుముఖులై హైదరాబాదు రాజధాని గాదనికి అంగీకరిస్తే ఇబ్బందే లేదు లేక పోతే అప్పుడే కర్నూలు శాశ్వతం రాజధాని కావాలో, లేక ఇంకో పట్టణం ఏమైనా కావాలో ఆంధ్రశాసనసభ్యులే నిర్ణయించుకోవచ్చు శాశ్వతి రాజధాని, ఆందోళనకు, నిర్ణయానికి ఇది సమయంగాదు" అని బెజవాడ గోపాల రెడ్డిగారు నిన్న కాయింత్రం మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాల ఆంధ్ర ప్రాంత తిరగ ఆనందోత్సవాలకు అధ్యక్షతవహిస్తూ చెప్పారు.

కళాశాల ఆవరణ త్రివర్ణ పతాకాలతో మనుమామిడితోరణాలతో, విద్యుద్దీపాలతో మరి విద్యార్థులు రమ్యంగా, దుర్భేద్యంగా అలంకరించారు విద్యార్థి అధ్యక్షులు ఎస్ మునిరత్నం బాయుడు గారు అతిథులకు స్వాగతమిచ్చారు కుమారి వింజమూరి సరస్వతి, కుమారి నిడుదవోలు జోగాబాయి గారల ప్రార్థనతో సభాకార్యక్రమం ప్రారంభమైంది

శ్రీ గోపాలరెడ్డిగారు తమ ప్రసంగంలో ఇల్లా చెప్పారు - "40 ఏండుగా ఆంధ్రులు చేసిన తపస్సు ఫలించిన తర్వాత 40 రోజులు తిరగకుండా కృషి ఫలితాన్ని స్వప్న కాళ్యాన్ని చూసి మీ ఆనందోల్లాసాలను తెలుపుకోవడానికి ఈ ఉత్సవాలు జరుపుకోవడం సమంజసం అనిపించింది ఇది సమయంలో శ్రీరాములుగారు మహాతి పస్సులో నిమగ్నులై ఉన్నారు ఈజాదాయువు స్వర్గలోకంనుంచి ఈ టపాదోర్సవాలను చూస్తున్నారు. రాష్ట్రావతరణతో మనకు పెద్ద ఒరిగి పడినదేమీ లేదు 11 జిల్లాల పన్నులు మనం వసూలు చేసుకొని మనం ఖర్చు పెట్టుకొనే అధికారాన్ని సంపాదించుకున్నాము. ఇటీవు వారినుండి స్వరాజ్యం వచ్చినప్పుడు మనం చూసినంతి ఆనందం చూపలేనిది పనిలేదు. మన సాతిమీద ఎదో బ్రహ్మరాక్షసి కూర్చొని లేచి పోయినటులనిపించినదోర్సవంగా భావించ వలసరంలేదు. మనం అంతి ఉప్పొంగాల్సిన అవసరంలేదు. కాకపోతే మనకు ఒక సైతిక విజయాన్ని సాధించాలి తృప్తి ఉండవచ్చు మనం ఈ ఉత్సాహ ఉల్లాసాలను మనపై బడిన అపార బాధ్యతా నిర్వహణకు మళించి కార్యదీక్షతనిమ చూపితే రాష్ట్రం వచ్చినందుకు సార్థకత ఉంటుంది"

"రాష్ట్రావతరణను మనము వాస్తవిక పరిజ్ఞానంతో, పరిణామ దృష్టితో చూడాలి విధిజన తిర్యాత్ మనకు లోటుబడ్జెటు వచ్చింది. మద్రాసు వారికి మనకు బడ్జెటు కనిపిస్తోంది అందుకు దక్షిణాదివారున్నారు విద్యుచ్ఛక్తి కారణమవచ్చు మన దేశంలో సుపుష్కలంగా నీరు ఉన్నది విద్యుచ్ఛక్తి వ్యాప్తికి అవసరాలకొలదీ ఉన్నవి తీ లోటును భర్తీచేయడానికి ఈ ప్రణాళికలు ఏవిధంగానడిపించాలి అనే దాన్యతి మన ఆంధ్ర వాయువులమీద, మంత్రులమీద పడ్డది లోటుఉన్నదే అని ఎంతమాత్రము నిరుత్సాహపడనవసరం లేదు ఆంధ్ర రాష్ట్రం చాలా ఆర్థికసంపత్తి గలదిగా దానికి పడేండ్లు గట్టి కృషిచేస్తే ఫలితం కనిపిస్తుందని ఆంధ

హైదరాబాదు, విజయవాడ & మద్రాసు స్వాగతం

కవిరాజ్ పండిత గుర్లాదత్తిళిర్మ వైద్య వాచస్పతి, ప్రసంద ప్రఖ్యాత సర్వత్రిక్కల్ప ఔషధ తైలాదులకు ఇండియాలో ముఖ్య పట్టణాలకు ప్రతినెల విచ్చేసెదరు

హైదరాబాదు: ప్రతినెల 7 మరి మంది 9 వరకునివాసయవాడ: ప్రతినెల 10 నుండి 12 వరకు. మద్రాసు: ప్రతినెల 13 నుండి 15 వరకు తుదినిముసంవరకు క్రమం తప్పకుండుఅతైనచో విమానంలో ప్రయాణము చేయుదురు.

సంప్రదింపుప్రదేశాలు, గంటలు

తాజ్ మహమ్మద్ హోటల్ 88 అక్బర్ పద్దు వీధి నిజాంరోడ్ పోను 7474 వెలికిం హోటల్, సుమతిబిల్డింగ్, గాంధీ నగర్, విజయవాడ పోను: 288

అంబాసిడర్ హోటల్, 151, మౌంట్ రోడ్డు, మద్రాసు ఫోన్: 88923 పద్దు ఉ॥ 7-30 నుండి మ॥ 12 30 వరకు సా॥ 4-0 నుండి రా॥ 7 30 వరకు పై షెడ్యూలు గమనించి వలహా పొందండి

"సవరత్ని కల్ప" వాడండి

శివదు, రత్నములు, ముత్యములు వగైరా తామ్మిది విలువగల రత్న గలనినది

గుండె జబ్బులకు	నిద్రికి
వరములు బలహీనతకు	మూర్ఛకు
అజీర్ణ వ్యాధులకు	అతిమూత్రమునకు
విత్తివిషములకు	మొలలు, ఉబ్బసం

శాశ్వతముగా పోవుటకు వాడండి ఆరోగ్యమును చేకూర్చుటకు దీని కిదియే సాటి

ఢిల్లీ బెంగుళూరు, కోయంబత్తూరు, మదురై, ఎర్నాకుళం, అలిప్పే & మంగుళూరు క్యాంపుల అడ్రసులకు, ఉచిత విలువేదురు వ్రాయండి:-

The Manager NAVRATNA KALPA PHARMACY Jullundur City (India) Grams Navratna Phone 401

దక్షిణ రైల్వే

ప్రకటన నోటీసు

మద్రాసు సెంట్రల్ స్టేషన్ మరియు సాల్టుకోటాల్లు వద్ద పార్శిల్సు డిలివరీ విద్దతి

ఇందు వెంట ప్రజల యొక్క విమర్శ తెలియపర్చుట దేనగా, 1953 నవంబరు 16 తేదీ నుండి పెడిపోవు వస్తువులు, న్యూసు పేపర్లున్ను, క్రింద నివరింపబడిన స్టేషనులనుండి మద్రాసు సెంట్రలుకు బుక్కు కాబడిన పిలిము పార్శిలున్ను తప్ప, మిగతా పార్శిల్సు అన్నియు మద్రాసు సెంట్రలు స్టేషన్ లోగాక, పాల్టుకోటాల్లు వందలిడి డెక్కన్, పార్వర్తీపురం షెడ్ వద్ద డిలివరీ యివ్వబడును డిలివరీ ఆఫీసు ఆదివారములు మినహా రోజూ ఉ 10 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు పనిచేయును.

ఎ సెంట్రల్ రైల్వే - బొంబాయి ఏరియా

1 వాడి బందరీ పార్శిల్స్
2 కల్యాణదిని
3 గిర్గాం
4 సెంట్రల్ రైల్వేలోని బొంబాయి టి టి & కళ్యాణ్ స్టేషనుల మధ్యనుండు పబ్బాక్ స్టేషనుల్సు
బి తూర్పు రైల్వే కలకత్తా ఏరియా

(1) హౌరా
(4) కలకత్తా చుట్టుపట్టనుండు దిగువ పబ్బాక్ స్టేషనులు

1 బిల్లాహా	7 వైహతి
2 బల్లీ	8 కంచరిపారా
3 కోవాగర్	9 అగర్పారా
4 పిండ్రూరు	10 బల్గారియా
5 చంద్రనగూడు	11 టిటాగర్
6 బంపబటి	12 బాటానగర్

(3) కలకత్తాలోని దిగువ సిటీ బుకింగు ఆఫీసులు

1 బుర్రాబజారు 3 డుప్లాట్ రోడ్డు
2 కారిజారిపేవీధి 4 ఎస్ప్లనేడ్ మాన్షన్సు

లిస్టులో చెప్పిన స్టేషనులనుండి రాబడు పెడిబోవు వస్తువులు, న్యూస్ పేపర్లు పార్శిల్సు, ఫిలిము బాక్సులు, సుత్రిమ ముత్యాలు సెంట్రలులో డిలివరీ యివ్వబడును మరియు ఇతర స్టేషనులనుండి బుక్కు కాబడిన పార్శిల్సు మాత్రం ప్రకారం మద్రాసు సెంట్రలులో డిలివరీ యివ్వబడును.

మద్రాసు, 28 10 53 } చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు

ప్రకటన

గుత్తి (అనంతపురం జిల్లా)

లో మా ఆంధ్ర దైనిక, పచిత్రవార, భారతి మాసపత్రికలను తమ స్వంత బాధ్యతపై విక్రయించుటకు శ్రీ వి హనుమంతాచారిగారిస్థానే శ్రీ పి శ్రీరాములు చెట్టిగారిని 8 11-53 నుండి మా ఏజంటుగా నియమించడమైనది

* * *

కావలెను

కోల్లూరులో (గుంటూరు జిల్లా) మా ఆంధ్ర దైనిక, పచిత్రవార, భారతి మాసపత్రికలను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు స్యూస్ ఏజంట్ కావలెను.

మేనేజరు, ఆంధ్రపత్రిక

సాదిక్ మంత్రిపదవీ స్వీకారం

ఉపమంత్రిగా లడక్ లామా నియామకం

త్రివేంద్రం, నవంబరు 6: జి ఎం సాదిక్ ఇవ్వాళ ముంత్రిపదవి స్వీకరించారు. పదిరి రియాసత్ అలుపు చేతి పదవీప్రమాణం చేయించారు. తర్వాత లడక్ లామా కుచుక్ బకూలా, అహగుల్లా మీర్ లచే ప్రధాని బక్షీసులాం సహమ్మద్ పదవీప్రమాణాలు చేయించారు మరో ఉపమంత్రిగా వియూకు డైన మేజర్ బ్యూర్ సింగ్ దరిమిలా పదవి స్వీకారం చేస్తారు

విదేశీ స్థావరాలు కుతంత్రాలకు నెలవులు

గోవా ప్రజాపార్టీ కార్యదర్శి ప్రకటన

బొంబయి, నవంబరు 7 భారతి దేశంలోని విదేశీ స్థావరాలు దొంగ వ్యాపారానికీకాక అంతర్జాతీయ ఉత్పాతాలకూ సూత్ర చారిత్యానికి కూడా నెలవులుగా వుంటున్నాయని గోవా ప్రజాపార్టీ ప్రధాన కార్యదర్శి జార్జిఫెర్నాండెజ్ అన్నారు

భారతి ప్రభుత్వం గోవా సరిహద్దున తిష్ఠవేసిరచ్చలు తీసుకోవాలనీ, రాజకీయసమస్య పరిష్కారం కావాలంటే ఈ సరిహద్దును మూసివేయడంకూడా అవసరమనీ ఆయన సూచించారు.

పాకిస్థాన్-అమెరికా సైనిక ఒప్పందము

న్యూయార్కు టైమ్సు సూచన

కరాచీ, నవంబరు 6 పాకిస్థాన్ అమెరికాల మ్యూచువల్ ఒప్పందం జరిగి అవకాశముమీర్చి ప్రవర్తించే న్యూయార్కు టైమ్సు పత్రిక సంపాదకీయమును పాకిస్థాన్ ప్రభుత్వం కటిగాత్రి లాంఛనంగా పత్రికలకు విడుదలచేసింది

పాకిస్థాన్ ప్రభుత్వ దృక్పథానికి అనుగుణంగా వుండే విధ్యయ పత్రికా సంపాదకీయాలను మాత్రమే ప్రభుత్వం పాధారణంగా విడుదలచేస్తూ వుండడం వల్ల ఈవిడుదలకు చాలా ప్రాముఖ్యం వున్నదని రాజ్యాంగ తంత్రజ్ఞులు అంటున్నారు. పాకిస్థాన్ ప్రభుత్వం న్యూయార్కు టైమ్సు సంపాదకీయాలకు చాలా విలువ యిస్తుందని గూడా యీవర్గాలవారు అంటున్నారు.

'పాకిస్థాన్‌కో వప్పందము' అనే శీర్షికను న్యూయార్కు టైమ్సు ఈ క్రింది విధంగా వ్రాసింది ప్రెసిడెంటు ఐసెన్‌హోవర్‌తో మ, ఇతర ప్రభుత్వాధికారులతోను మట్లాడడానికి పాకిస్థాను గవర్నరుజనరలు గులామ్ మహమ్మద్ వచ్చేవారం వాషింగ్టన్ వస్తున్నారు ఈ సంభాషణలు ముఖ్యంగా ఉభయ దేశాలయధ్య సైనిక ఒప్పందం చేసుకునే అవకాశంపై కేంద్రీకృతి ఎవుతివని విశ్వసించ బడుతున్నవి మధ్యప్రాచ్య ప్రాంతరక్షణ సంస్థ స్థాపనకు జరిగినకృషి యింతవరకు ఫలించలేదు ప్రస్తుత దశలో బలహీనమైన కొన్ని దేశాలవర్గంతో వప్పందం చేసుకోడంకంటె బలిష్ఠమైన దేశం కొదగిన పాకిస్థానువంటి దేశంతో ది పాక్షికమైన యేర్పాటు చేసుకోడం యొక్క ప్రయోజనకరంగా వుంటుంది టర్కీతో చేసుకున్నట్లు యిప్పుడు పాకిస్థానుతో సైనికవప్పందం చేసుకుని ఉత్తరోత్తర ప్రాంతీయ రక్షణ యేర్పాటు చేయవచ్చు

ఉన్నత పాఠశాల కొత్తభవనం

మద్రాసు, నవంబరు 7: మద్రాసు ముఖ్యమంత్రి చక్రవర్తి రాజగోపాలాచారిగారు విన్న పాయింత్రం శివ ప్యామయ్యరుపతి ఉన్నత పాఠశాల మైలాపూరులోని కొత్త భవనాలను ప్రారంభించారు విద్యార్థులు సంపూర్ణ విద్యను నేర్యాలని ముఖ్య మంత్రి అన్నారు

"పెంపుడు కొడుకు"

ప్రపాద్ ఆరుపిక్చర్సువారి "పెంపుడు కొడుకు" చిత్రం ఈనెల 12 వ తేదీన విడుదల కానున్నదని తెలుస్తున్నది ఈచిత్రంలో పుష్పవల్లి, మురారి పాత్రిత్రి, ప్రపాద్, శ్రీరామమూర్తి, గణేశన్, ఎస్ వి రంగారావు మున్నగువారు నటించారు డైరెక్టరు ప్రపాద్, సంగీతం రాజేశ్వరరావు

మద్రాస్ పార్క్ ఫెయిర్ ప్రదర్శనలు

మద్రాసు, నవంబరు 7 48 పంలల నుంచీ మద్రాసులో జరుగుతున్న పార్క్ ఫెయిర్ విశేషాలు, వస్తు ప్రదర్శన ఈ నెల॥ నవంబరు 20 నుంచి జనవరి 17 వ తేదీ వరకూ జరగుతవి ఇందులో మామూలుగా సుప్రసిద్ధ, పారి పవారిపండేలు కుస్తీలు మొదలైన వన్నీ మామూలుగా జరుగుతవి

ఈ నెల॥ వివాహకులు విన్న జరిపిన వి లేఖరులు గోష్ఠిలో ఎం ఎం ఆయ్‌గారు ఒక్కటి చేయండి అనేక చోటనుంచి వివిధజేట్లుగా వివిధగీతాలతో మాట్లాడే విద్యను ప్రదర్శించారు ఒకబొమ్మను స్ట్రింగులు పొట్టుకూ తల కదలించేటట్లు చేసూ, అది మాట్లాడుతున్నట్లుగా వి వి పించేట్లు చేశారు ఇది, ఇంకా ఇతర విశేషాలు ఉండగలవని, నిర్వాహకులు చెపుతున్నారు.

తూర్పుబెంగాల్ హిందువుల దుస్థితి

పాక్ రాజ్యాంగపరిషత్తు నిర్ణయంపై శ్రీఘటర్జీ వ్యాఖ్య

న్యూఢిల్లీ, నవంబరు 6 పాకిస్థాన్ మతి రాజ్యంగాచేయు పాక్ రాజ్యాంగ పరిషత్తు కృతినిశ్చయమై వున్నటయితే తూర్పు బెంగాలులోని లక్షలాది హిందువులకు గొప్ప ఆపద సంభవిస్తుందని అ భా హిందూమహాసభాధ్యక్షులు, పార్లమెంటు సభ్యుడు అయిన శ్రీ ఎన్. సి ఘటర్జీ ఈవేళ యిక్కడ హెచ్చరించారు

ముసిమతేతర పక్షాలు తీవ్రంగాప్రతిఘటించినప్పటికీ పాకిస్థాను ప్రజలకు ఇస్లామ్‌మతి సిద్ధాంతాలను బోధించే సంస్థల నెలకొల్పాలని పాక్ రాజ్యాంగ పరిషత్తు ఇటీవల చేసిన నిర్ణయంపై వ్యాఖ్యానిస్తూ శ్రీ ఘటర్జీగారు ఇలా సహానుభూతంతో మెలగాలని కోరుతున్న పాకిస్థాన్ ప్రధాని మహమ్మద్ అలీ, ఇతర మంత్రులు తాము ప్రకటిస్తున్న సిద్ధాంతాలను ధైర్యంగా నిలబెటుకొనజాలకపోయారు పాకిస్థాన్ మతి రాజ్యం కానిస్తున్నారు ఇంగువల ఉత్తరోత్తరా పాకిస్థాను అభివృద్ధి నిరోధకులకు, మతాతీతులకు తగిలట్టు అవుతుంది వీరి అవశమే యిదివరలో మహాత్మానికి కారణమైంది

భారత ప్రభుత్వం జాగ్రత్తగా, హేద్వరికగా వుండాల్సిన సమయం వచ్చింది కోపనీయమైన ఈ వైఖరిని అవలంబిస్తే మైనారిటీలు పారసత్వ హక్కుల స్వాన్నటికి అనుభవించ జాలరని, నిలకడగలిగిన తమ ఎద్దతిలో జీవితం పాగించ జాలరని భారత ప్రభుత్వం పాకిస్థానుకు తెలియజేయాలి పాకిస్థాను ఈ వైఖరి గూర్చి ఇల్లా అన్నారు ప్రజాపాలనా విధానంలో విశ్వాసం కలవారందరు పాక్ రాజ్యాంగ పరిషత్తులోని ప్రతిపక్ష బాయకుల వైఖరిని ఏమర్థించాలి పాక్ రాజ్యాంగ విధానంలో యిటువంటి పరతు వుండడం మైనారిటీలపై యుద్ధం ప్రకటించడమేనని ప్రతి హిందువును, ప్రతి భారతీయుడు తిలచకతప్పగు అభ్యుదయ విరోధకమైన ఈ సూత్రమును పురస్కరించుకుని అభివృద్ధి విరోధకులైన ముల్లాలు యెంతైనా ఉపద్రవం కలిగించవచ్చు

పాకిస్థానులోని మైనారిటీలమన ప్రత్యేకమైన పాక్ రాజ్యాంగ పరిషత్తు గ్రహింప లేదని ఆ సభలో జరిగిన చర్చలవల్ల స్పష్టమవుతున్నది ఇండియా పాకిస్థానులకే అవలంబిస్తే మైనారిటీలను కొంత భూభాగం ప్రత్యేకించాలని లేదా జనాభా మార్పిడి కోవాలని ఈ దేశ ప్రజలు ఆందోళన చేయాల్సి వస్తుంది"

లక్నో వైద్యవిద్యార్థి మరణం

లక్నో, నవంబరు 6 గత వారాంతమున యిక్కడ జరిగిన అల్లరులలో తుపాకిగుండు మూలముగా గాయపడిన మెడికల్ కాలేజి రీడరు తత్ఫలితగతి విద్యార్థి జి ఎల్ గౌండర్ ఈ వేళ పాయంత్రం 5 గంటలకు మరణించినవి అధికారిక్యా ప్రకటన వెలువడింది

అంత్యక్రియల ఊరేగింపు ఆరు గంటలకు మెడికల్ కాలేజినుంచి బయలుదేరింది ఈ ఊరేగింపుకు పి ఎస్ పి నాయకుడు త్రిలోక్ సింగు, కమ్యూనిస్టు నాయకుడు జోషీ, మెడికల్ కాలేజి సూపరింటెండెంటు శ్రీ ఆర్ కె టాండన్, డా॥ భేరుయా, మెడికల్ కాలేజి ఉపాధ్యాయులు, విద్యార్థులూ నాయకత్వం వహించారు.

గౌండర్ మరణవార్త టెలిఫోనులో విని గౌ రాజా మహారాజ్ సింగ్ త్రిలోక్ సింగుతో కలిసి వెంటనే మెడికల్ కాలేజికి వచ్చి ముగురితో హాస్టలతో గౌండర్‌కు జోహారులు అర్పించారు వందిలాది విద్యార్థులు చేతులు జోడించి కళేబరంచుట్టూ తిరిగి జోహార్లు అర్పించారు

తిరువాత ఊరేగింపులోనివారు రెండునిమిషాలు మౌనంగా వుండి శ్మశానానికి బయలుదేరారు ఊరేగింపు ఒక మైలుపొడుగు వుంది

పాకిస్థానులో స్త్రీలకు ప్రత్యేక ప్రాతినిధ్యం

కరాచీ, నవంబరు 6 ప్రజాసభలో స్త్రీలకు 14 స్థానాలను ప్రత్యేకించ పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తువారు నిన్న నిర్ణయించారు రాజ్యసభలో స్త్రీలకు రెండు స్థానాలను యిచ్చారు ప్రత్యేకించారు

ఈ ప్రత్యేకింపులో తూర్పు బెంగాలుకు 7 స్థానాలు, పంజాబుకు మూడు స్థానాలు లభిస్తవి తక్కిన రాష్ట్రాలకు ఒక్కొక్క స్థానం లభిస్తుంది

సమయం వచ్చినప్పుడు, ప్రజల వాంఛలకు అనుగుణంగా జమ్మూ, కాశ్మీరుకు ప్రాతినిధ్యం యివ్వడానికి సభవారు నిర్ణయించారు.

జనఘడీ, మూసవదరులు విడుదల పొందినప్పుడు వాటికి ఇవ్వదగినప్రాతినిధ్యమును నిర్ణయించాలని సభవారు నిర్ణయించారు

జనసంఘం ఖండనదినం

కలకత్తా, నవంబరు 6 శ్యామప్రసాద్ ముఖర్జీ మృతిపట్ల ప్రభుత్వ విధానానికి నిరసనగా ఈ 15 వ ఖండన దినం జరపడానికి భారతీయ జనసంఘం నిశ్చయించింది.

ఫ్రెంచిచిండయాత్రలను భగ్నపరచండి

వీట్నాం ప్రజలకు వీట్మిన్ సేనాని ఉద్బోధ

పారిస్, నవంబర్ 6 ఉత్తర వీట్నాంలో ఫ్రెంచిచిండయాత్రలను భగ్నపరచవలసిందిగా ప్రజలను కోరుతూ వీట్మిన్ పర్యవేక్షణాని జనరల్ గియాప్ ఇవ్వాళ ప్రకటన చేశారు

ఆ పని పాధిరచటానికి ఆయన ఈ క్రింది సూచనలు చేశారు (1) కూటయుద్ధం పాగించి వీట్మిన్ సేనలు అవకాశాలు ముప్పుపడ్డాల్లా శత్రుసేనలను నిర్మూలించాలి (2) ప్రజలంతా తమ రక్షణయేర్పాటును కట్టుదిట్టం చేసుకుని వీట్మిన్ బలాలతో సహకరించాలి (3) ఉత్తరానికి ఫ్రాన్సుసేనలను పంపబోవనికి వీలు లేకుండా దక్షిణ వీట్నాంలోనూ, మధ్యవీట్నాంలోనూ వీట్మిన్ సేనలు దాడులు ఎక్కువ చేయాలి

ప్రస్తుత ఫ్రెంచిచిండయాత్రి విరమ్యం చేయతగదని కూడని జనరల్ గియాప్ వీట్నాంప్రజలను హెచ్చరించారు

సూడాన్ ఎన్నికలలో ఈజిప్టు జోక్యం

ఈడెన్ ఆరోపణకు ఈజిప్టన్ మంత్రి సమాధానం

కైరో, నవంబరు 6 ఈజిప్టు సూడాన్ ఎన్నికలలో జోక్యం కలిగించుకొంటున్నదని యిటీవల చేసిన ఆరోపణలను బుజువు చేయాలని ఈజిప్టుమంత్రి మేజర్ సాలాహుద్దీన్ బ్రిటిష్ విదేశాంగశాఖ మంత్రి అయిన ఆంథోనీ ఈడెన్‌ను సవాలు చేస్తున్నారు.

బ్రిటిష్ కామన్సు సభలో ఈడెన్ చేసిన ప్రకటనకు సమాధానమిస్తూ ఎన్నికలలో జోక్యం కలిగించుకుంటున్నదని బ్రిటన్ పని సులేమాన్ ప్రత్యేకంగా పని చేశాడు.

బ్రిటిష్‌వారి ద్రవ్యసహాయం పొందుతున్న ఎన్నికతి ప్రాచ్య రేడియో స్టేషను ఈజిప్టుకో కలిసి పోగోరుతున్న సూడానీస్‌కు ప్రతికూలంగా ప్రచారం పాగిస్తున్నదనీ, బ్రిటిషు వాణిజ్య రాయబారి కార్యాలయం ఈజిప్టుకు ప్రతికూలంగా ప్రచారం పాగిస్తున్నదనీ ఈజిప్టుమంత్రి ఆరోపణ చేశాడు

ఈజిప్టు ఎన్నికలలో జోక్యం కలిగించుకున్నట్లు ఒక్క బుజువైనా మాపాలని సులేమాన్ ఈడెన్‌ను సవాలు చేస్తున్నాడు

బ్రిటన్, రష్యాల సంబంధాలు

ఈడెన్ వివరణ

లండన్, నవంబర్ 6: బ్రిటిష్ విదేశాంగ మంత్రి ఈడెన్ నిన్న పార్లమెంటులో మాట్లాడుతూ బ్రిటన్ రష్యాల సంబంధాలను వివరించారు బ్రిటిష్ జాతీయులను వివాహాడాడిన పోలియట్ స్త్రీలను రష్యా వదిలి వెళ్లటానికి అనుమతించే ప్రసక్తి మీదనూ, విలాస యాత్రికుల రాకపోకలకు పాస్‌పోర్టులు కలిగించటాన్ని గురించి ఇంకా ఒప్పందం కుదరలేదని అయన తెలియ చేశాడు

రష్యాలో బ్రిటిష్ రాయబారి ప్రోద్యోగుల పంచారం పెగల నిర్బంధాలను పడలించటం మొదలైన చర్యలు కొన్ని తీసుకోబడ్డవని అయన అంగీకరించారు

పశ్చిమ జర్మనీకి ఆటం విచ్ఛేదక కర్మాగారాలు

బాన్ ప్రొఫెసర్ ప్రకటన

బెర్లిన్ డార్మ్, నవంబరు 6 పశ్చిమ జర్మనీకి అణువును భేదించే కర్మాగారాలు పున్నాయని బాన్ విశ్వవిద్యాలయ ప్రొఫెసరు రిగిలర్ ఈ వేళ యిక్కడ శాస్త్రజ్ఞుల సంఘం శాఖలో వెల్లడించారు పశ్చిమ జర్మనీలో అతి ముఖ్యమైన పది హీడెల్ బర్గు విశ్వవిద్యాలయములోని 'సైక్లోట్రాన్' అణుకర్మాగారం 2 కోటి ఎలెక్ట్రాను వోల్టులను ఉత్పత్తిచేసే అణుకాంతిని పున్నది 3 కోటి ఎలెక్ట్రాన్ వోల్టులను ఉత్పత్తి చేసే ఒక సైక్లోట్రాన్ జనీవాలో నిర్మించబడుతున్నదనీ అని ప్రొ॥ రిగిలర్ తెలిపాడు.

ట్రూమన్ హయాంలో ఉద్యోగిపై ఆరోపణ

చికాగో, నవంబరు 6: ట్రూమన్ హయాంలో కోరియాంగశాఖ సహాయ కార్యదర్శిగా వుండిన హారీడెక్సటర్ వైట్ హోలియట్ గూఢచారి అని అమెరికా అటార్నీ జనరల్ అన్నారు ఫెడరల్ దర్యాప్తు బ్యూరో ఈ విషయం అధ్యక్షుడుకి తెలియజేసినా కూడా వైట్‌ను పదవిలో వుండనిచ్చారనికూడా అయన అన్నారు

ట్రూమన్ దీనిపై వ్యాఖ్యానిస్తూ అటువంటిది జరిగినట్లు తమకు జ్ఞాపకం లేదనీ, వైట్ తప్పుడారి లోక్కిట్టు తెలియగానే అతన్ని లాగి పారవేశామనీ అన్నారు రిపబ్లికను ఇటీవలి ఎన్నికల్లో ఓడిపోవటంతో ఏదో విధాన డెమొక్రాటిక్ పార్టీపై దుష్ప్రచారాయత్నాలని ప్రభుత్వం పతిమతి పడుతోందనికూడా అన్నారు.

మొసాదిక్ కోర్టు మార్షల్ విచారణ

ఆదివారంనాడు ప్రారంభం

హేగ్, నవంబరు 6: పూర్వ ప్రధాని మొసాదిక్ కోరు మార్షల్ విచారణ ఆదివారం మధ్యాహ్నం ఆరంభం కానున్నది మొసాదిక్ స్వయంగా నూరుపేజీల డిఫెన్సు బ్రీఫు వుంచినట్లు తెలిసింది

పర్షియా పాను చమురుపానికి కుట్ర చేశారనే ఆరోపణపై ముస్సురిని అరెస్టు చేశారు అక్టోబరు 26 వ తేదీ ఉత్తరం సందర్భంలో చేతిబాంబును విసిరి పాను చమురాలని వీరు పన్నుగడపన్నారట

చైనా తీరంలో బ్రిటిష్ నౌకపైదాడి

హాంకాంగ్, నవంబర్ 7: ఈ వేళ ఉదయం 9 గంటల ప్రాంతంలో, చైనా ఆగ్నేయ తీరాన అమోయ్ ద్వీపానికి 55 మైళ్ల దూరంలో బ్రిటిష్ రవాణానౌక హైడ్రాలాక్ మీద ఎవరో ఫయింగ్ ఫోర్ట్రెస్ విమానం ఒకటి 8 బాంబు దాడి చేసిందని బ్రిటిష్ నౌకాదళ కేంద్రం ఇక్కడ ప్రకటించింది అయితే నష్ట మేమీ జరగలేదని ఆ ప్రకటన తెలిపింది.

ఈ దాడికి ముందు ఎవరికో యుద్ధనౌక ఒకటి దీనిమీద దాడిచేసినట్లు కూడా ఆ ప్రకటన తెలుపుతున్నది

చైనాకు ఇండొనేసియా రబ్బరు ఎగుమతి

అమెరికా ఆందోళన

వాషింగ్టన్, నవంబరు 6 ఎగుమతి చేసే ఇండొనేషియన్ ప్రభుత్వ నిర్ణయం అమెరికాకు చాలా ఆందోళన కలిగిస్తున్నదని విదేశాంగ కార్యకలాపాలశాఖ అధికారులు ఈ వేళ తెలిపారు

'యుద్ధసామగ్రిని చైనీస్ కమ్యూనిస్టులకు పంప గూడదని ఐక్యరాజ్య సమితి చేసిన తీర్మానానికి యిది కవలము విరుద్ధము' అని ఒక అధికారి ఉద్ఘాటించారు

'ఐక్యరాజ్య సమితి పట్ల భక్తివిశ్వాసాలు కల ఇండొనేషియా, జనరల్ ఎసెంబ్లీ తీర్మానాన్ని తిరస్కరిస్తుందని ఇండొనేషియన్ ప్రధాని అలీ సస్రామిడ్జోజో 11 తేదీన చేసిన ప్రకటనకు ఇది విరుద్ధము. ఇండొనేషియన్ ప్రభుత్వం హఠాత్తుగా తన విధానాన్ని యెందుకు మార్చుకున్నదో బోధపడడం లేదు' అని అధికారులు అన్నారు.

కమ్యూనిస్టు చైనాకు రబ్బరు ఎగుమతి చేసే ఏంకల్పాన్నీ ఇండొనేషియా కొనసాగించేటట్లయితే పరస్పర భద్రత చట్టం అంతర్గత తిమయిన యుద్ధచట్టం (బాటిల్ ఆక్ట్) లో నిబంధనలను ఇండొనేషియాకు వర్తింపజేసేవిషయమై అమెరికా ఆలోచించాల్సి వుంటుందని ఈ అధికారులు తెలిపారు ఏకమ్యూనిస్టు ప్రాంతానికి రబ్బరుతో సహా ఆయుధాలు, మందుగుండు మున్నగు యుద్ధసామగ్రిని పంపే దేశాలకు అమెరికా సహాయాన్ని అపివేసేయేర్పాటు ఈ బాటల్ ఆక్టులో వున్నాయి రబ్బరు, వైద్యానికి కావలసిన కొన్ని యితర వస్తువుల విషయంలో ప్రెసిడెంట్ ఐసెన్‌హోవరు మినహాయింపులు చేసి సహాయాన్ని ఆపుచేసే బట్టయితే అమెరికా అధిదేతకు భంగం కలుగుతుందని నిర్ణయించవచ్చు చైనాకు ఇండొనేషియన్ రబ్బరు ఎగుమతి ఐసెన్‌హోవరు ప్రభుత్వానికి కష్టమైన సమస్య అవుతుందని వీరు తెలుస్తున్నారు కొంతకాలం క్రిందట కమ్యూనిస్టులతో రబ్బరు ఎగుమతికి కంట్రాక్టు చేసుకున్నందుకుగాను సింహళానికి చేసే సహాయాన్ని అమెరికా ఆపివేసింది

లేబర్ పార్టీ

లండన్, నవంబరు 6 బ్రిటిష్ లేబర్ పార్టీ ఛాయా మంత్రిమండలికి వామపక్ష బాయకుడు బెవాన్ ఎన్నికైనాడు పార్లమెంటులో లేబర్ పార్టీ ఏయేవిధంగా వ్యవహరించాలో మంత్రిమండలి బాయకుడు అట్లీకి సలహాలిస్తుంది.

ప్రపంచ కార్మిక సంస్థలో రష్యా చేరిక

లండన్, నవంబరు 6: ప్రపంచ కార్మిక సంస్థలో చేరి రష్యా విశ్వాసం చింది అని లెక్కిలోని పోలియట్ ప్రతినిధి ప్రకటించారు డైరెక్టర్ జనరల్‌కి లేఖ వ్రాశారు ఇవ్వాళ్టి రష్యా ఇందులో చేరలేదు ఈ సంస్థలో కార్మికులకు ప్రాతినిధ్యం ఎక్కువ చేయడానికి తాము నిరంతరం కృషి చేయడం అవసరమని తాము భావిస్తున్నట్లు కూడా రష్యా తిరస్కరణ ఆ ఉత్తరంలో తెలుపబడింది

కీరవందరీ క్షేత్రంలో బ్రహ్మోత్సవాలు

కృష్ణాజిల్లా చిలకలూరిపేట కీరవందరి క్షేత్రంలో కార్తీకశుద్ధ దశమి సోమవారం మొదలు పూర్ణిమ శుక్రవారం వరకు శ్రీ పాండురంగ స్వామి వారి బ్రహ్మోత్సవములు యథావిధిగా జరగునని, ప్రతిదినము హరిజనామసంకీర్తనలు, హరికథాకాలక్షేపములు ఉండవని, ధర్మకర్తలు సింహంగారు తెలుపుతున్నారు.

క్రీడా రంగం

యూనివర్సిటీల వాలీబాల్ తొలిపోటీలో ఆంధ్ర గెలుపు

టిబెండ్రం, నవంబరు 7 ఈ వేళ ఇక్కడ ప్రారంభమయిన పాత్ తోస్ యూనివర్సిటీల వాలీబాల్ పోటీలో ఆంధ్రా యూనివర్సిటీ జట్టు తొలి పోటీలో గుజరాత్ యూనివర్సిటి జట్టును ఓడించింది (15-9, 15 9)

రేపు తిరువాన్కూరు, మద్రాసుల మధ్య పోటీజరుగుతుంది.

భారత ఫుట్‌బాల్ సంఘంపై హైకోర్టులో దావా

కలకత్తా, నవంబరు 6: పాకిస్థాన్ ఆటగాళ్ళయిన నయాజ్ అలీ, మహమ్మద్ ఖలీలు ఇండియా ఫుట్ బాల్ పోటీలకు అడరాదని ఆంక్షపెట్టిన అధికారం తాత్కాలికంగా భారత ఫుట్ బాల్ సంఘానికి లేకుండా కలకత్తా హైకోర్టు నేడు ఇంజంక్షన్ యిచ్చింది సోగడి యీ సంఘం పరిగణన 8 సం॥ ల పాటు రద్దుచేసిన తూర్పు బెంగాల్ కోరికమీద ఈ ఇంజంక్షన్ ఇవ్వబడ్డది

రేడియో

సోమవారం, నవంబర్ 9

విజయవాడ

ఉ॥ 6-55 ప్రాతఃకాలం 7 0 తెలుగువారి 7-15 మద్రాసు (బి) వరకు 7 30 మద్రాసువరకు 8-0 ఆంగ్లమున వా॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు 1-0 మద్రాసు (బి) వరకు 1-30 మద్రాసు (ఎ) వరకు 1-40 హిందీలో వా 1-50 తెలుగువ వా 2-0 మద్రాసు (బి) వరకు 2 15 హైస్కూలు విద్యార్థుల కార్యక్రమం 4-0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకార్యక్రమం

సా॥ 5-30 ఎస్ జనార్దనరావు 6-0 సంగీతకచేరి 6 15 స్థానిక ప్రకటనలు, వాతావరణం 6-20 వాద్యబృందం 6-30 గ్రామస్థులకార్యక్రమం 7-30 కల్పలతి (రి) 7-45 ఆంధ్ర రంగస్థలము (ప్రసంగం) బందా కనకలింగేశ్వరరావు 8-0 అపురూప కీర్తనలు విలయ విద్వాంసుడు 8 15 చిలకలూడి వెంకటేశ్వరశర్మ 9-0 ఆంగ్లమున వా 9 15 వివాహాలు (ఆంగ్లలో చర్చ)

మద్రాసు (ఎ)

ఉ॥ 6 55 ప్రాతఃకాలం 7-0 వాద్యసమ్మేళనం 7-15 తిరుమలమ్మ భా 7-30 అర్ మహాలక్ష్మి (గాత్రం) 8 ఆంగ్లమున వార్తలు

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు (తమిళం) 1 మహిళా మండలి (తమిళం) 1 30 గీతమంజరి (రి) 1 40 హిందీలో వార్తలు 1-50 గీతమాలిక (రి) 2 తమిళమున వార్తలు 2 10 మద్రాసు (బి) వరకు, 2/15 హైస్కూలు విద్యార్థుల కార్యక్రమం 4 ప్రాథమిక పాఠశాలావిద్యార్థుల కార్యక్రమం (తమిళం)

సా॥ 5-30 గంధర్వకోకిల యస్ కృష్ణమూర్తి (గాత్రం) 6 ఆంగ్లమున వార్తలు 6 20 ఎస్ వి పార్థసారథి వీణ 7 అనంతిభారతి దళసుబ్రహ్మణ్య కీర్తనలు, 7-15 తమిళమున వార్తలు, 7-30 ప్రశ్నోత్తర సమాంగం (ఆంగ్లం) 7 30 గీతాంతయ్ 8-0 మద్రాసు (బి) వరకు 8-30 ఎస్ ప్రభాకర్ 9-0 ఆంగ్లమున వా॥ 9-15 హిందీపాఠము (తమిళం) 9 30 మద్రాసు (బి) వరకు

మద్రాసు (బి)

ఉ॥ 6-55 మద్రాసు (ఎ) వరకు 7 తెలుగువ వా॥ 7-15 ఉదయగానము (రి) 7-30 మద్రాసు (ఎ) వరకు

మ॥ 12-0 కార్మికుల కార్యక్రమం 12 30 మాధ్యమికపాఠశాలా విద్యార్థులకు 1-0 గీతమాలిక (రి) 1-30 ఆంగ్లమున వార్తలు 1 40 గానమంజరి (రి) 1-50 తెలుగువ వా॥ 2 కారిజారిపేట్ బాలయవిద్వాంసుడు 2 15 మద్రాసు (ఎ) వరకు 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు, 4 30 మద్రాసు (ఎ) వరకు,

సా॥ 5-30 మదరాసు (ఎ) వరకు, 6 15 సాయంసంగీతం (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7 తెలుగువ వా॥ 7-15 గ్రామస్థు